Alicja Maria Kuberska

# (Not) my poem

# (కాదు) నా కవిత




**Dr. Lanka Siva Rama Prasad**

**డాక్టర్ లంకా శివరామప్రసాద్**

అలిస్జా మేరియా కుబెర్‌స్కా

# (కాదు) నా కవిత

Alicja Maria Kuberska

# (Not) my poem

డాక్టర్ లంకా శివరామప్రసాద్

Dr. Lanka Siva Rama Prasad

# అలిస్జా మేరియా కుబెర్‌స్కా
# (కాదు) నా కవిత
# (Alicja Maria Kuberska's (Not) my poem)

✧✧✧———————————————————✧✧✧

by

**Dr. Lanka Siva Rama Prasad**

June 2021

Copyright @ 2021

**Alicja Maria Kuberska**

Published by:

**Dr. Lanka Siva Rama Prasad**
**Srijana Lokam / Writer's Corner**
Prasanthi Hospital
Sivanagar, WARANGAL-506 002,
Telangana, INDIA
Mobile : 8897849442, 6305677926
Email: lankasrprasad@gmail.com
**www.anuvaadham.com**

Price : ₹ **300** **$ 6**

Cover Design & Post Script :

**Prakash Pula**

Printed at :

**Vasavi Printers**
J.P.N. Road, Warangal. Ph : 0870-2426364

# ప్రస్తావన

2017లో మొరాకోలోని రబాత్ నగరంలో పరిచయమైన ఓ అపురూప స్నేహమయి - Alicja Maria Kuberska. ఆనాటి నుంచి మా స్నేహం నిరంతరాయంగా వృద్ధి చెందుతూనే ఉన్నది. 2018లో ఆమె కవితలను "Moments-క్షణాలు'' పేరిట ద్విభాషా కవిత్వంగా (ఇంగ్లీషు-తెలుగు) వెలువరించాము. ఆ పుస్తకం ఆమె దేశమైన పోలండ్‌లో ఆవిష్కరించబడింది అతిథిగా నేను పోలండ్ సందర్శించినపుడు అనేకమంది సుప్రసిద్ధ కవుల మధ్యన.

"(Not) my poem - (కాదు) నా కవిత" మా రెండవ పుస్తకం. దీనిలోని కవితలన్నీ 'ఎలిస్జా కుబెర్‌స్కా' మనసులోని కరుణను, ప్రేమను; మనిషిపై, మానవత్వంపై ఆమెకున్న నమ్మకాన్ని వివిధ కోణాల్లో వ్యక్తపరుస్తాయి. మరల మరల చదవాలనిపించే ఆమె కవితలు మనసును ఆర్ద్రం చేసి గుండెను బరువెక్కిస్తాయి.

సృజనలోకపు (Writers Corner) - 2020-స్వర్ణలేఖిని-"Golden Pen Award" ను అందుకున్న ఈ ద్విభాషా కవితాసంపుటి పాఠకులను అలరిస్తుందని, ఇండో-పోలిష్ స్నేహ సంబంధాలకు ఉదాహరణగా నిలుస్తుందని సృజనలోకం గాఢంగా విశ్వసిస్తున్నది.

**- డాక్టర్ లంకా శివరామప్రసాద్**

# విషయ సూచిక


1. (Not) My Poem .................... (కాదు) నా కవిత .......................... 9
2. A Winning Lot ...................... గెలుపు పందెం .......................... 11
3. The Islands of Happiness ..... ఆనంద ద్వీపాలు ........................ 13
4. Thief of Dreams .................. కలల దొంగ ............................. 15
5. A Philosopher and a Poet ..... వేదాంతి – కవి .......................... 17
6. Incorrigible Dreamer ........... సరిదిద్దలేని స్వాప్నికుడు ................ 19
7. Surge-Outflow ...................... ఉధృత ప్రవాహం ....................... 21
8. Small Temptations ................ చిన్ని చిన్ని ప్రలోభాలు .................. 23
9. For One Penny ...................... ఒక పైసా చాలు ........................ 25
10. Different Levels .................. వివిధ స్థాయిలు ........................ 27
11. Among Stars ........................ తారల మధ్య ............................ 29
12. Meeting with Eve ................ ఈవ్‌తో సమావేశం ..................... 31
13. The Taming of Time ............ కాలాన్ని మచ్చిక చేయడం ............. 33
14. The Drawer with Memories . జ్ఞాపకాల సొరుగు ...................... 35
15. Only a Letter ........................ ఒక ఉత్తరం మాత్రమే ................. 37
16. Conversation at Breakfast .... ఉదయపు సంభాషణ .................. 39
17. Farewell .............................. వీడ్కోలు ................................. 41
18. Pearls .................................. ముత్యాలు ............................... 43
19. Some Trees .......................... కొన్ని చెట్లు ............................. 45
20. Lost Data ............................. కోల్పోయిన సమాచారం ............... 47
21. Crying Angel ........................ దుఃఖిస్తున్న దేవదూత .................. 49
22. Celebrity ............................. ప్రముఖ అతిథి .......................... 51
23. Portrait ................................ చిత్రం ................................... 53
24. The Wonders of the World ... ప్రపంచపు వింతలు ..................... 55
25. Tree and I ............................ చెట్టు–నేను ............................. 57

26. On the Wedding Day ........... పెళ్లిరోజు ................................ 59
27. Passenger ............................ ప్రయాణీకురాలు ....................... 61
28. Woman in Red Dress ........... ఎర్రటి దుస్తుల్లో ఆమె ................... 63
29. Encounter With a Stranger ... అపరిచితుడితో సమావేశం ............ 65
30. Beautiful Girl ...................... అందమైన బాలిక ........................ 67
31. Strangers in the Bar ............ బార్‌లో అపరిచితులు ................... 69
32. The Internet Romance .......... అంతర్జాల ప్రేమ ....................... 71
33. Wasted Moments ................. వృధా క్షణాలు .......................... 73
34. Child's Drawing .................. పసితనపు బొమ్మలు ..................... 75
35. The Immigrant ..................... వలసజీవి ................................ 77
36. The Next Chance ................. తరువాత అవకాశం ..................... 79
37. City of My Childhood .......... నా చిన్నప్పటి నగరం .................. 81
38. Familial Reunions ............... కుటుంబ కలయికలు ................... 83
39. The House of My Childhood నా చిన్నప్పటి ఇల్లు ..................... 85
40. Home ................................... ఇల్లు ....................................... 87
41. Death of a Home ................. గృహ మరణం .......................... 89
42. Barefoot on the Stubble ....... దుబ్బులపై నగ్నపాదాల నడక ......... 91
43. The Move ............................ నిష్క్రమణ ............................... 93
44. Holiday Picture ................... సెలవు దినపు చిత్రము ................ 95
45. Everything Is Possible ......... అన్నీ సాధ్యమే .......................... 97
46. It Has to Be ......................... ఇది ఇలా ............................... 99
47. Prayers ................................ ప్రార్థనలు ............................. 101
48. Familiar Faces ..................... పరిచిత వదనాలు ..................... 103
49. Footprints ............................ పద ముద్రలు ......................... 105
50. Three Opinions .................... మూడు అభిప్రాయాలు ................ 107
51. My Angel ............................ నా దేవదూత .......................... 109
52. Searching ............................ వెదకడం .............................. 110

53. A Prayer of Thanks .............. కృతజ్ఞతా ప్రార్థన ...................... 113
54. Rose Without Thorns .......... ముళ్లు లేని గులాబి .................. 115
55. The Homeless ...................... నిరాశ్రయులు ......................... 117
56. The Beggar ............................ బిచ్చగాడు ............................. 119
57. Spring in Budapest .............. బుడాపెస్ట్‌లో వసంతం ............... 121
57. Sense of Security ................ భద్రతా భావం ........................ 123
59. In the Attic .......................... అటకలో ............................... 125
60. Venus de Milo ..................... వీనస్ డి మిలొ ........................ 127
61. Fish in the Water ................ నీటిలో చేప ........................... 129
62. Mendacity ........................... అబద్ధాలాడే గుణం .................. 131
63. Lethargy .............................. బద్ధకం ................................ 133
64. Unexpected Parting ............ అనుకోని వీడ్కోలు .................... 135
65. Cyberman ........................... సైబర్‌మాన్ ............................ 137
66. Memory of Gens ................. జన్యువుల జ్ఞాపకాలు ................. 139
67. Pilot to a Girl ...................... బాలికతో పైలట్ ..................... 141
68. Another Flight ..................... మరో విమాన ప్రయాణం ........... 143
69. Sailing through the Sky ........ ఆకాశంలో ప్రయాణం ............... 145
70. Metal Birds ......................... లోహ విహంగాలు .................... 147
71. Clouds Beneath Me ............. దిగువన మేఘాలు .................... 149
72. Fate of the Artist ................. కళాకారుడి నియతి .................. 151
73. History ............................... చరిత్ర ................................. 153
74. Like Auschwitz .................... ఆస్చ్విట్జ్‌లా .......................... 155
75. Liberation Anniversary at Auschwitz .. విముక్తి దినం ఆస్చ్విట్జ్ వద్ద ......... 157
76. Menorah .............................. మెనొరా ................................ 159
77. Free Will ............................. స్వేచ్ఛా సంకల్పం ..................... 161
78. Secret GMO ........................ రహస్య జన్యుమార్పిడి జీవులు ....... 163
79. GMO- new Frankenstein ..... జన్యుమార్పిడి జీవులు – నవీన ఫ్రాంకెన్‌స్టీన్ 165

80. GMO Means Death .............. జన్యుమార్పిడి జీవులు – మృత్యువు ... 167
81. The Extinction of Humanity మానవత్వపు అంతర్ధానం............. 169
82. Act of Leaving ...................... వదిలివెళ్లడం ........................... 171
83. Hospital Window .................. వైద్యాలయపు కిటికీ ................... 173
84. Death .................................... మృత్యువు .............................. 175



# (Not) My Poem

*For Huw Edwards*

I wrote a few words and secured them permanently.
Reflections and emotions created the stanzas.
I uttered the final sentence,
and my poem moved like a zephyr,
Kissing my lips lightly as he left, gliding away to strangers.

He slipped into eyes, where tears are born.
He whispered tender words to hearts
and they faintly shivered.
He pricked dormant consciences,
made stale by daily routine.
He consoled a sad lady, Melancholy.

At night he soared skywards
parting heavy curtains of clouds.
The stars glistened over illuminated moonlit paths for lovers
The tender song of a lone nightingale
echoed around the dark abyss
and sank softly into swooning scents of flowers.

Sometimes my faithless lover returns
- beloved son of the muse, but child of mine no more

# 1. (కాదు) నా కవిత

పదాలు కొన్ని వ్రాసి పదిలపరచాను శాశ్వతంగా
తలపులు, ఉద్వేగాలు తలలెత్తాయి చరణాలుగా
ఆఖరి వాక్యాన్ని అలా పలుకగానే
నా కవిత కదిలింది అతడిగా పశ్చిమ మంద్ర పవనంలా
సుతిమెత్తగా నా అధరాల్ని స్పృశిస్తూ, అపరిచితులవేపు అలలు అలలుగా

అతడు నా కనులలోకి జారుకున్నాడు, కన్నీటికి జన్మస్థానాలవి,
హృదయ సాంత్వనమొసగు హృద్యమ పదాలనాలపిస్తూ;
నా గుండె ఝల్లుమన్నది, మంద్రంగా కంపించినది
దైనందిన యాంత్రిక జీవన ప్రయాసతో
నిద్రాణమై ఉన్న మనస్సాక్షిని మేల్కొల్పినాడు.
దుఃఖోద్విగ్న భారయై ఉన్న యువతిని ఓదార్చినాడు.

రాత్రివేళ నింగికెగిసినాడు, దట్టమైన
మబ్బుల తెరలను చీల్చుకుంటూ అతడు;
ప్రేమికుల కొరకు పరచి ఉన్న వెన్నెల దారులలో
మెరిసినాయి నక్షత్ర దీపాలు;
చీకటి అగాధాల గుండా ప్రతిధ్వనిస్తున్నది
ఒంటరి కోయిల కోమల గీతం, పరవశించే
పూల పరిమళాలలో, మునిగిపోయింది మెత్తగా,

ఒక్కోసారి తిరిగివస్తాడు, విశ్వాసం లేని అతగాడు
ఇప్పుడు సరస్వతీ ప్రియ కుమారుడు, ఇక నా పుత్రుడు కాబోడు!

– హ్యూ ఎడ్వర్డ్స్ కోసం

# A Winning Lot

*For Mirabelle Maslin*

Life happened to me.
With a gift of knowing the good with the bad.
I can capture fleeting thoughts
And stop time with a word.

The everyday delights,
Bring great mysteries.
Constant wonder is my lot.
I marvel at the greenness of the leaves
And how many sounds
Are concealed in the throats of birds.

Exceptional chance
To examine the shapes and colors of clouds,
To feel the menace of lightning.

It is a pity to waste any minute
On senseless sorrows.
I have a one-way ticket

# 2. గెలుపు పందెం

నా జీవితం నడిచింది
మంచీ చెడుల తారతమ్య గ్రాహక శక్తి అనే కానుక వలన
నేను ఎగిరిపోయే ఆలోచనలను పట్టుకోగలను
ఒక్క మాటతో కాలాన్ని ఆపగలను.

దైనందిన ఆనందాలు
గొప్ప దుఃఖాలను తెస్తాయి
నిరంతర ఆశ్చర్యం నా సంపద
ఆకుల హరిత వర్ణాన్ని చూసి అచ్చెరువందుతాను
పక్షుల గొంతులలో దాగి పలికే పలుస్వరాలను పరికిస్తాను.

అరుదైన అవకాశం
మేఘ మాలికల వర్ణ వైచిత్రులను చూడడం
మెరుపు తీగె అల్లరిని స్పృశించడం

అనవసరపు ఏడ్పులతో
వృధా కాలయాపన అవివేకం
నా దగ్గర ఉన్న టిక్కెట్టు ఒకవేపుకు వెళ్లేందుకే!

**– మిరాబెల్లె మాస్లిన్ కోసం**

# The Ishinds of Happiness

*For Kenneth Holmes*

dreams come true in the Bahamas

let’s go there
where the wind brushes the green hair of palm trees
the huge ocean murmurs sleepily
the golden sand remembers footprints
and the sun disappears in blue water in the evening

before the black butterfly appears
we have time to write a few lines of a poem
and to share our thoughts like a slice of bread

only there
we can entrust our secrets to the stars

# 3. ఆనంద ద్వీపాలు

స్వప్నాలు ఫలిస్తాయి 'బహామా'లో

పద వెళదాం, పామ్ చెట్టు హరిత శిరోజాల్ని
పవన వీచికలు దువ్వుతున్న చోటుకు,
ఓ పెద్ద సముద్రం నిద్రమత్తులో గుసగుసలాడుతున్నపుడు
స్వర్ణ సైకత స్థలులు పదముద్రలను గుర్తుతెచ్చుకుంటున్నపుడు
సాయంవేళలో సూర్యుడు నీలిజలాల్లో అదృశ్యమవుతున్నపుడు...

నలుపు సీతాకోక చిలుకలు ప్రత్యక్షమయ్యే ముందు
మనకు సమయమున్నది కొన్ని కవిత్వ పంక్తులు వ్రాసేందుకు
మన ఆలోచనలను రొట్టెముక్కలా పంచుకునేందుకు

అక్కడ మాత్రమే
మనం మన రహస్యాలను నక్షత్రాలకు ఎరుక పరుచుకోగలం!

**– కెన్నెత్ హోల్ట్స్ కోసం**

# Thief of Dreams

I was silent, smiling, undemanding.
You did not expect that I would take without consent.
I was too close, and everything was within the reach of my hand.

Like a thief, I stole your glances and loneliness.
Your thoughts, I tied in a myriad of knots, creating a dense net,
And from dreams, I wove a gentle curve of a woman's figure.

I stoked the spark of passion in your eyes, and a fire erupted.
I wrapped us in a sweet scent of flowers in my hair
And we glided towards many, distant nights.

Day has no right to enter the precipitous depth.
It is a place, in which the contours of black shadows fall asleep.
Only at the bottom of the abyss, can dreams and starlight be seen.

You are from Mars, I am from Venus.
Far planets are the bright points on a firmament of tenderness.
Our words and hands attracts to the force of gravity of life.

# 4. కలల దొంగ

మౌనంగా, చిరునవ్వు నవ్వుతూ, ఏ ఒత్తిడీ లేకుండా
నీ అనుమతి లేకుండా తీసుకుంటానని నీవనుకోలేదు
ఎంత సమీపంగా ఉన్నానంటే, అన్నీ నా చేతికందేంత దూరంలోనే

దొంగలా, దొంగిలించాను నీ చూపుల్నీ, ఒంటరితనాన్నీ
నీ ఆలోచనలను, అసంఖ్యాకపు ముడుపులతో కట్టి
ఒక వల తయారు చేసాను
కలల నుంచి, ఓ స్త్రీమూర్తి వంపుల్ని తీర్చిదిద్దాను.

నీ కనులలోని భావావేశపు నిప్పు కణికల్ని రాజేయగా
ఓ ప్రచండాగ్ని ప్రజ్వరిల్లింది; మనల్ని దాచాను
నా శిరోజాలలోని సుమధుర సుమ పరిమళాలలో;
మనం జారుకున్నాం అనేక సుదూర రాత్రులలోకి.

ఆ అవపాతపు లోతుల్లోకి వెళ్లే హక్కు పగటికి లేదు
అచ్చోట నల్లటి నీడల ఆకృతులు నిద్రిస్తుంటాయి;
కలలు, నక్షత్ర కాంతులు కానవచ్చేది
ఆ అగాధపు అట్టడుగున మాత్రమే.

నీవు కుజగ్రహ వాసివి, నేను శుక్రగ్రహ కన్యకను
కోమలత్వపు అంతరిక్షాన సుదూర గ్రహాలు కానవస్తాయి వెలుగు చుక్కలై
మన మాటలు, చేతలు ఆకర్షింపబడతాయి జీవిత గురుత్వాకర్షణ శక్తి వేపు!

# A Philosopher and a Poet

*For Michael Iva*

they met between heaven and earth
at the place where time and matter are irrelevant
at a higher level of abstraction
they overcame the barriers of the real world .

he brought a white canvas and philosophical maxims
she brought the paint brushes
and a handful of dreams in words
they painted the picture in many shades of blue
they poured their thoughts and feelings into the ether

he sketched the outlines of life with a bold navy blue line
she filled the background with gentle azure brushes,
together they added a few colorful spots of astonishment,
his eyes are hazel and hers are green

# 5. వేదాంతి - కవి

వాళ్లు కలుసుకున్నారు భూ స్వర్గ లోకాల మధ్య
అక్కడ కాలము-పదార్థము స్పృహ ఉండదు
అదొక ఊర్ధ్వ లోక నైరూప్యస్థితి
వాస్తవ ప్రపంచపు అడ్డుగోడలను దాటివచ్చారు వాళ్లు.

అతడు తీసుకువచ్చాడు తెల్లటి కాన్వాస్, వేదాంత వాక్యాలు;
ఆమె తెచ్చింది రంగుల కుంచెలను, దోసిలి నిండిన కలలను పదాలలో...

వారు చిత్రించారు చిత్రాన్ని అనేక నీలి నీడలలో
వాళ్ల ఆలోచనలను, ఉద్వేగాలను, వొలికించారు ఈథర్‌లోకి

జీవితపు రూపురేఖల్ని అతడు చక్కటి నీలంతో చిత్రించాడు
నేపథ్యాన్ని చిత్రించిందామె ఆకాశ నీలంతో...
ఇద్దరు కలిసి ఇంకొన్ని ఆశ్చర్యపు వర్ణాల్ని పొదిగారు అద్భుతంగా
అతడివి లేతగోధుమ నేత్రాలు
ఆమెవి ఆకుపచ్చని కళ్లు

*- మైఖేల్ ఈవా కోసం*

# Incorrigible Dreamer

*For Mark Avila*

Every day I am slowly leaving.
I step to the rhythm of minutes.
The evanescence is astounding
- Days and years pass
At an ever increasing speed.

I am living in an ephemeral world.
My house of cards can be demolished
By each gust of events,
But with an insistence of a maniac, I build
Castles in the air, inside my imagination.

I am running towards mirages and I am looking for
Greener grass in the neighbor's garden
I cannot appreciate what I have
- I regret only when certainty
Turns into uncertainty.

I know I am an incorrigible dreamer

# 6. సరిదిద్దలేని స్వాప్నికుడు

నేను నడుస్తాను నెమ్మదిగా ప్రతిరోజూ
నిముషాల లయలో అడుగులేస్తుంటాను
ఈ అస్థిరత్వం ఆశ్చర్యజనకమైనది
– రోజులూ, ఏళ్లూ గడుస్తాయి
అంతకంతకూ ఎక్కువయ్యే వేగంతో...

నేను నివసిస్తున్నాను అశాశ్వత ప్రపంచంలో
ఈ పేకమేడ ఎప్పుడైనా కూలిపోవచ్చు గాలి తాకిడికి
ఉన్మత్తుడిలా, మూర్ఖపు పట్టుదలతో
నేను నిర్మిస్తాను గాలిమేడలను నా ఊహాలోకంలో.

నేను పరిగెడుతున్నాను మృగతృష్ణల వేపు
పొరుగువాడి తోటలో ప్రశస్తమైన పచ్చికను చూస్తున్నాను
నాకున్న దానితో సంతృప్తి లేదు
నిశ్చితి అనిశ్చితిగా మారినపుడు పశ్చాత్తాపపడతాను

నాకు తెలుసు నేనొక సరిదిద్దలేని స్వాప్నికుడనని.

## Surge - Outflow

Sensitivity sentences one to loneliness,
empathy brings one closer to people.
Subsequent influx and efflux of feelings
teach the physics of existence.

I know,
I will not build the bridge between heaven and earth,
I will not catch up the waning moon,
I will not find the end of the rainbow.

I'm so close, you can almost touch my hand
and yet I'm far distant from your thoughts.

Life disappoints,
dreams give hope.

# 7. ఉద్ధృత ప్రవాహం

సున్నితత్వం దారితీస్తుంది ఒంటరితనానికి
సానుభూతి సన్నిహితత్వాన్నిస్తుంది.
ఆ తరువాత వచ్చే అనుభూతుల ఆటుపోట్లు
తెలియజెబుతాయి ఉనికి భౌతిక సూత్రాలను.

నాకు తెలుసు,
స్వర్గ భూలోకాల మధ్య వారధి నిర్మించలేనని,
కృష్ణపక్ష క్షీణ చంద్రుడిని అందుకోలేనని,
ఇంద్రధనుస్సు చివరను వీక్షించలేనని.

నేను చాలా దగ్గరగా ఉన్నాను, నీ చేతికందేంత దగ్గరలో
కాని, నీ తలపుల కందనంత దూరంలో

జీవితం నిరాశపరుస్తుంది
కలలు ఆశను ప్రసాదిస్తాయి.

## Small Temptations

The lures appear out of nowhere and weigh next to nothing.
Light and airy - they sneak quietly through life,
They are translucent, barely visible and noticeably weak.

They do not have a specific gravity of serious sins.
Quickly, in ad- hoc mode, they justify the offenses.
They do not leave the marks of their stay in memory
and conscience.

They abandon responsibilities, forget the dates on the calendar
They sit comfortably in a chair
and fly to the blue realm of dreams,
where the aromas of coffee are entangled in the whiff of the
cheesecake or apple pie.

No regard for calories ,
they add cream and delicacies to the ice- cream,
They melt in the mouth the sweetness of stuffed chocolates,
In the evening they serve a glass of champagne with strawberries.

On the sunny and warm days they invite one to walk to the park
to buy from a florist the bouquets of violets
with their last few pennies.
The blameworthy and reckless, they do not worry about finances.

Small enticements and small fibs know each other vey well.
They together discount the extraordinary beautiful handbags,
dresses and shoes.
Sometimes they occasionally purchase the colorful
scarves and the beads.

Innocent sins are full of irresistible charm and grace,
And as water droplets falling on stone systematically,
They crush the monolith of serious standards and steadfast rules.

# 8. చిన్ని చిన్ని ప్రలోభాలు

భారరహితం, శూన్య జనితం ఈ ఆకర్షణలు
గాలిలా తేలిక, జీవితంలో చడీచప్పుడు లేకుండా సాగిపోతాయి.
పారదర్శకమై, కనీకనబడకుండా చాలా బలహీనంగా ఉంటాయి.

తీవ్ర పాపాల బరువుండదు వాటికి
త్వరితంగా, తదర్థకంగా సమర్థిస్తాయి ఆవేశపు పనులను
జ్ఞాపకాలలో, మనస్సాక్షిలో వాటి గుర్తులుండవు.

బాధ్యతారహితమై క్యాలెండర్‌లో రోజుల్ని మరచిపోతాయి
హాయిగా కూర్చుంటాయి వాలుకుర్చీలో
స్వప్నాల నీలిలోకాల్లో ఎగురుతుంటాయి
అక్కడ కాఫీ పరిమళాలు, మధురభక్ష్యాల సువాసనలతో
జతకూడి ఉంటాయి.

క్యాలరీల గురించిన దిగులుండదు
అయిస్‌క్రీంకు వెన్న మీగడలద్దుతారు
చాకొలెట్‌ల మధురిమతో నోటిలో కరిగిపోతాయవి
సాయంకాలం స్ట్రాబెర్రీలున్న ఛాంపేన్ అందిస్తారక్కడ

వేసవి దినాల వెచ్చదనంలో వాహ్యాళికి ఆహ్వానిస్తారు
నీవక్కడ ఊదాపూల గుత్తుల్ని కొనవచ్చు
వాటికై వాళ్లు తమ దగ్గరున్న ఆఖరి పైసల్ని నీకిస్తారు
డబ్బు గురించి చింతలేదు, నిర్లక్ష్యమను, తప్పుపట్టు, ఏమీ అనుకోరు.

చిన్ని ఆకర్షణలు, చిన్ని కట్టుకథలు పరస్పర మిత్రులు
చక్కటి చేతి సంచులు, దుస్తులు, కాలిజోళ్లు కలిసి బేరమాడతారు
అప్పుడప్పుడూ రంగురంగుల తువ్వాళ్లనూ, పూసల దండలనూ-

అమాయకపు పాపాలలో ఆపలేనంత ఆకర్షణ, మజా ఉంటాయి
శిల మీద నీటిచుక్కలు ఓ పద్ధతిలో పడుతున్నట్లు
అవి కఠిన ఆచారాల్ని, పద్ధతుల గండశిలలను కరిగిస్తాయి.

# For One Penny

I wander like an organ- grinder along the streets.
I sell dreams.
For one penny I recall the past.

Paradox.
The water splashes in leaky shoes
While I talk about happiness.
It's hard to notice when you have it.
When it's gone, there is regret at its passing.

I'm calling :
"Buy your dream!"
"Buy your dream to turn back time!"
"Relive better moments,
have a chance to do it over!"

# 9. ఒక పైసా చాలు

వీధులన్నీ తిరిగాను అవయవాల ‘మర’లా
నేను కలలను అమ్ముతాను
ఒక్క పైసాతో గతాన్ని పిలుస్తాను

అసంభవం
వదులు చెప్పుల్లో నీళ్లు కదుల్తున్నాయి
నేను సంతోషం గురించి ప్రస్తావించినప్పుడల్లా,
నీవెప్పుడు ఆనందంగా ఉన్నావో గుర్తించడం కష్టం
అది వెళ్లిపోయినాక మొదలవుతుంది పశ్చాత్తాపం

నేను కేకలిడుతున్నాను
‘మీ కలల్ని కొనుక్కోండి!’
కాలాన్ని వెనక్కి మళ్లించేందుకు కలల్ని కనుక్కోండి!
అపాత మధుర క్షణాల్లో ఆనందించేందుకు
మరల ఆ అవకాశాన్ని పొందేందుకు!

# Different Levels

Between **I want** and **I’d like to**
There’s a space of impossibilities.

**I want** - boldly aims at the target
Ignores obstacles, oversteps barriers.

**I’d like to** - takes hesitant steps,
Pauses halfway,
Looks timidly backwards,
Often thinks about resignation,
Breaks down when facing difficulties.

I discover the meaning and the power of the word.
I leave **I’d like** to behind
And enter the level of **I want.**

# 10. వివిధ స్థాయిలు

నాకిది కావాలి ఇప్పుడు, నాకిది కావాలి కి మధ్య
ఉంటుంది అసాధ్యాల ప్రదేశం

నాకిది కావాలి ఇప్పుడు గురిపెడ్తుంది గమ్యం వేపు
అడ్డంకుల్ని అధిగమించి సాగుతుంది ముందుకు

నాకిది కావాలి వేస్తుంది నెమ్మదిగా అడుగులు
ఆగుతుంది మధ్యలో
వెనక్కి తిరిగి చూస్తుంది బెరుకుగా
మధ్యలో విరమించుకోవాలనుకుంటుంది
కష్టాలెదురైతే క్రుంగి పోతుంది

పదపు అర్థాన్ని, శక్తిని కనుగొన్నాను నేను
'నాకిది కావాలి' ని వెనకనే వదిలేసి
నాకిది ఇప్పుడే కావాలంటున్నాను.

# Among Stars

*For Doug Sandvick*

I wait for the downpour of stars,
Maybe I have time to whisper a wish.
I look with hope to the Leonids.
I believe that I will see the falling sparks.
The dancing Pleiades stirred up a cloud of dust.
Jealous Orion will not overtake them
And Sirius will not find the seven nymphs.

Morpheus leads to the land of sleep
Somewhere on the edge of the River Styx.
My beloved knows the secrets of existence
And all the metamorphoses of the cosmos.
Every night he carries me in his arms
And gives to the possession of Apollo and the muses.
He plaits visions into prophetic premonitions.

Berenice sacrificed her golden braid to the heavens.
She explains sadly,
That she has not found happiness on Earth
Among the gods and among stars.

# 11. తారల మధ్య

నక్షత్రకాంతుల కుండపోతలో నేను ఎదురుచూస్తున్నాను
ఒక కాంక్షను కోరుకునే సమయమున్నది నాకు
లియోనిడ్ ఉల్కల వేపు ఆశతో చూస్తున్నాను
రాలుతున్న రవ్వలను చూడగలనన్న నమ్మకం నాకున్నది
నాట్యం చేస్తున్న సప్త సోదరీమణులు ధూళిమేఘాన్ని సృష్టిస్తున్నారు
అసూయతో ఒరియాన్ వాటిని దాటిపోలేడు
సిరియస్‌కు కానరారు ఏడుగురు అక్కచెల్లెళ్లు.

నిద్రా రాజ్యానికి ప్రభువు మార్ఫియస్
స్టిక్స్ నది ఒడ్డున ఉన్నదా దేశం.
నా ప్రియతముడికి ఉనికి రహస్యం తెలుసు
విశ్వపు రూపాంతరాలు కూడా
ప్రతి రాత్రీ నన్ను తన చేతులలో మోసుకువెళ్తాడు
అపోలో, మ్యూజ్ దేవతలకు అప్పగిస్తాడు
దృశ్యాలను భవిష్యత్ సూచనలుగా జోస్యం పేనుతాడు.

బెరినిస్ తన స్వర్ణ కేశాలను త్యాగం చేసింది స్వర్గం కొరకు
ఆమె వివరిస్తుంది విషాదంగా
తనకు భూమి మీద సంతోషం లభించలేదని,
దేవతల మధ్యన తారల మధ్యన కూడా!

*– డౌగ్ శాండ్‌విక్ కోసం*

# Meeting with Eve

*For Byoung Il Sun*

Eve had modest dreams.
She wanted to disappear in the crowd
of ordinary, happy people
and know the taste of love.

We met in a cafe.
She drowned sadness and fatigue
in a strong, aromatic coffee.
I drowned reveries in the glass of cognac

Memories receded time
and I saw again the carefree girls.
I did not see the bitterness in the eyes of Eve
and saw no worries hidden in her wrinkles

She mused and extinguished her cigarette.
Present time returned brutally.
She talked about poverty
and problems with her unloved husband.

I said goodbye to Eve for another few years.
I left her when I got your text message
- Come home, it is late.
I am waiting for you.

# 12. ఈవ్‌తో సమావేశం

ఈవ్‌కు వచ్చేవి సాధారణ స్వప్నాలు
సాధారణ జనంలో అదృశ్యమవ్వాలని
గుంపులో ఆనందంగా గడుపుతూ
ప్రేమ మాధుర్యాన్ని తెలుసుకోవాలనీ...

ఒక కేఫ్‌లో కలుసుకున్నాం మేము
చిక్కటి వేడి కాఫీలో
అలసటను, విచారాన్ని ముంచేసిందామె
కొగ్నాక్ ద్రవంలో ఊహా విహారాన్ని ముంచాను నేను

జ్ఞాపకాలు వెనక్కి వెళ్లాయి కాలంలో
మరల చూసాను నేను బరువు బాధ్యతలు లేని పిల్లల్ని
ఈవ్ కళ్లలో తీవ్రతను చూడలేదు నేను,
ముఖం ముడతల మధ్య దాగిన దిగుళ్లనూ,

ఆమె సుతారంగా ఆర్పివేసింది సిగరెట్టు
వర్తమాన కాలం ముందుకొచ్చింది కర్కశంగా
ఆమె పేదరికం గురించి మాట్లాడింది
తాను ప్రేమించని భర్త గురించి చెప్పింది

ఈవ్‌కు వీడ్కోలు చెప్పాను మరల కొద్ది సంవత్సరాల వరకూ
ఆమెను విడిచి వచ్చాను నీ సందేశం చూడగానే–
– 'ఇంటికిరా ఇప్పటికే ఆలస్యమయ్యింది.
నీకోసం ఎదురు చూస్తున్నాను'

**– *బైయూంగ్ IIసన్* కోసం**

# The Taming of Time

*For Joosung Kim*

I returned home
And the hearts of old clocks began to revive.
I like it when they play merry melodies
And tap out dancing rhythms.
The calendar lost a lot of pages
And turned the past into present.

Again,
I forgot about something and didn't do it.
I do not despair, I do not spin a vision of a parallel reality.
I accept the present day.
And bear the consequences of my errors.
It is hard, but I cannot change the course of history.

I smile indulgently at my reflection in the mirror.
We patiently tame the time together
And turn an enemy into a friend.

Over the years,
I have learned to approve of my imperfection.

# 13. కాలాన్ని మచ్చిక చేయడం

ఇంటికి తిరిగి వచ్చాను నేను
పాత గడియారాల హృదయాలు మరల బతికాయి
నాకిష్టం అవి ఆనందగీతాల నాలపించడం
వాటి నృత్య రీతులు లయలూనూ
క్యాలెండర్‌లో చాలా పేజీలు పోయాయి
గతాన్ని వర్తమానంగా మార్చాయి

మరల
నేను చేయనిదేదో ఆ విషయం మరచిపోయాను
నిరాశ లేదు, సమాంతర వాస్తవ దృశ్యభ్రమణం కాదు
ఈ రోజును అంగీకరిస్తాను
నా తప్పుల పరిణామాల్ని భరిస్తాను
కష్టమే, కాని, చరిత్రగతిని మార్చలేను.

అద్దంలోని నా ప్రతిబింబాన్ని చూసి చిరునవ్వు నవ్వాను
ఇద్దరం కలిసి కాలాన్ని మచ్చిక చేస్తాం
శత్రువును మారుస్తాం మిత్రుడిగా.

గడచిన సంవత్సరాలలో
నేర్చుకున్నాను నా లోపాలను అంగీకరించడం.

*– జూసంగ్ కిమ్ కోసం*

# The Drawer with Memories

*For Pradeep Chaswal*

In the modem world,
full of rush and brilliant inventions,
I am a living relic of a bygone age.
I keep some strange treasures
and a sheaf of yellowed letters
inside a sentimental drawer.
I impart colours to the faded memories
and I allow the past moments to return.

Just for me
the lilacs bloom again in a long-gone garden.
The dried four-leaf clover foretells good luck.
Someone, who is no more, worries about my health.
Love spells, from many years ago, return to me
and the withered petals of red roses smell intense.

From the position of an omniscient being
I read the sentences from the old correspondence.
I carefully study the art of life
and gain respect for these by-gone events.

# 14. జ్ఞాపకాల సొరుగు

నవీన ప్రపంచంలో
వేగవంతమైన అద్భుత ఆవిష్కరణలు,
గత కాలపు నమూనాగా మిగిలిపోయాను నేను
నా దగ్గర కొన్ని వింత నిధులున్నాయి,
పసుపురంగులోకి మారిన కాగితాల కట్ట
ఆ మేజాబల్ల సొరుగులో,
మాసిపోయిన జ్ఞాపకాలకు రంగులు వేస్తాను
పాత క్షణాలను రానిస్తాను

నా కోసం
ఎప్పుడో పోయిన తోటలో లిలాక్‌లు పుష్పిస్తాయి మరల
నాలుగు రేకల క్లవర్ అదృష్టాన్ని తెలియబరుస్తుంది
ఎవరో, ఇప్పుడు లేనివారు, నా ఆరోగ్య పరామర్శ చేస్తారు
ప్రేమల ఇంద్రజాలపు ఘడియలు అనేక ఏళ్లవి తిరిగి వస్తాయి
వాడిన ఎర్రగులాబి రేకలు గాఢ పరిమళాలను వెదజల్లుతాయి

సర్వవ్యాపక స్థితిలో ఉండి
నేను చదువుతాను గత కాలపు ఉత్తర ప్రత్యుత్తరాలను
జీవన విధానపు కళను జాగ్రత్తగా అభ్యసిస్తాను
గత కాలపు సంఘటనలకు గౌరవాన్ని కలిగిస్తాను.

**– ప్రదీప్ ఛాస్వాల్ కోసం**

# Only a Letter

*For Roseanne Terranova Cirigliano*

My heart had the shape of an envelope
I mailed it to you
- It’s only a letter - you said.

You opened it and read hastily,
And then you put it on the desk
On the top of bills and ads.

My heart faded
And turned into a piece of square paper.

# 15. ఒక ఉత్తరం మాత్రమే

నా హృదయం ఓ కవరు రూపంలో ఉన్నది
పోస్టు చేసాను నీకు
‘ఇది ఒక ఉత్తరమే కదా’ –అన్నావు నీవు.

తెరచి చదివావు ఆతృతగా
ఆ తరువాత దానిని సొరుగులో ఉంచావు
బిల్లు, కాగితాల మధ్యన

నా హృదయం మాసిపోయింది
నలు చదరపు కాగితంలా

*– రొజియానె టెర్రనొవా కిరిగ్లియానొ కోసం*

## Conversation at Breakfast

We remain like two lanterns on a narrow street
alienated by the light of day,
separated by the darkness of night.

For a short moment
the pale light of dusk envelopes us.
Between you and me
there is a black asphalt of loneliness.

In the depths of puddles
the world without colors can be seen.
All is seemingly calm,
only the mild wind wrinkles reflection.
The leaves from the trees fall to the ground
just like our dead, dispassionate words.

# 16. ఉదయపు సంభాషణ

ఒక ఇరుకు సందులో రెండు దీపాల్లా మేమిద్దరం
పగటి వెలుగు వేరు చేస్తున్నది మమ్మల్ని

ఓ స్వల్పక్షణం సేపు
చీకటి మసక వెలుగు మమ్మల్ని కప్పినది
నీకు నాకు మధ్య
ఒంటరితనపు నల్లటి తారున్నది

నీటిగుంటల లోతుల్లో
రంగులు లేని ప్రపంచం కానవస్తుంది
అంతా ప్రశాంతంగానే ఉన్నదనిపిస్తున్నా
ప్రతిబింబంలో ముడతలు తెస్తుంది చిరుగాలి
చెట్ల నుంచి ఆకులు రాలి నేలపై పడతాయి
జీవం లేని అభావ పదాల్లా.

# Farewell

you gave me
the lovely costly mascot
the smell of roses and violets
the taste of exquisite chocolates

you left me the bill for
the toy with markdowns
the wilted flowers
the expired sweets

love lost its charming character
it has evolved into a big egg
from which the hatred hatched

# 17. వీడ్కోలు

నీవు ఇచ్చావు
అందమైన ఖరీదైన చిహ్నాన్ని బహుమతిగా
గులాబి, వయొలెట్ల పరిమళాలు
ప్రశస్తమైన చాకొలెట్ మధురిమలు

ఆ బహుమతి ఖరీదును
వదిలి వెళ్లావు పాత గుర్తులతో
వాడిన పూలు
కాలం గడచిన తీపి భక్ష్యాలు

ప్రేమ కోల్పోయించి తన సమ్మోహనత్వాన్ని
అది పెద్ద గుడ్డుగా పరిణామం చెందింది
దాన్నుంచి ద్వేషం పొదగబడింది.

# Pearls

*For Blossom Lobo*

I held the suffering in my hand
- pearl beads removed from
the depths of the sea and dreams.
They were trapped in a box
and become gray from sadness.

They were strung on a thin thread
and knew the history of a familiarity.
Once they reflected the candlelight,
danced lightly on the neck,
and inhaled the smell of perfume.

I do not want memories.
I threw them into the ocean.
I returned my dreams to Poseidon
They fall with a quiet splash
- joyful and freed.

## 18. ముత్యాలు

బాధను నా చేతిలో భరించాను
-సముద్రం, స్వప్నాల లోతుల్లోంచి
తీసిన ముత్యాలను,
ఓ పెట్టెలో దాచిపెట్టాను
దుఃఖంతో అవి నల్లబడ్డాయి.

వాటిని సన్నటి దారంలో హారంగా చేసాను
వాటికి తెలుసు ఆత్మీయతా చరిత్ర
ఒకప్పుడు అవి కొవ్వొత్తి కాంతుల్ని ప్రతిఫలించాయి
మెడలో మెల్లిగా నాట్యమాడినాయి.
పర్ఫ్యూమ్ పరిమళాలను ఆఘ్రాణించాయి.

నాకు జ్ఞాపకాలక్కరలేదు
వాటిని విసిరేసాను సముద్రంలోకి
నా కలల్ని పొజిడాన్‌కు తిరిగి ఇచ్చేసాను
చిన్ని శబ్దంతో అవి పడినాయి
– ఆనందంగా, స్వేచ్ఛగా!

**– బ్లాసమ్ లొబొ కోసం**

# Some Trees

*For Jayaprakash Paramagru*

tell me
was I your birch tree
white
slender
with life-giving sap
rustling love spells
with petite leaves

perhaps, a spreading linden
with flowers scented by honey
sheltering you from the summer swelter
with green coolness

who am I today

doubtlessly, a coastal pine
with thick boughs
gnarled by the wind
rooted in the sandy soil
I battle the storms

# 19. కొన్ని చెట్లు

మాట్లాడు!

నేను నీ బిర్చ్ చెట్టునా
తెల్లగా
సన్నగా
జీవరసంతో తొణికిసలాడుతూ
ప్రేమ మంత్రాలు గలగలలాడిస్తూ
అందమైన ఆకులతో ఉన్నానా?

బహుశా, ఓ లిండెన్ తీగె
తేనెలూరే పూల సువాసనలతో
వేసవి ఉక్కబోతలో ఆశ్రయమిస్తున్నదా నీకు,
తన ఆకుపచ్చటి చల్లదనంతో

ఈ రోజున నేనెవరు?

నిస్సందేహంగా, తీరప్రాంతపు పైన్ వృక్షాన్ని,
మందపాటి కొమ్మలతో
గాలిని ఒరుసుకుంటూ
ఇసుక నేలలో పాతుకుని
యుద్ధం చేస్తున్నాను తుఫానులతో!

**– జయప్రకాష్ పరమగురు కోసం**

# Lost Data

*For Renata Pacyna*

I'm standing on an empty street accompanied by a cold wind,
which throws about pieces of paper and foil airily.
Rain drops whip my face and hands.

Darkness woke up windows of local houses,
their yellow eyes look at me with hostility
I'm not going home, all addresses are unfamiliar.

Thoughts like a frightened flock of crows fly around my head.
I don't remember anything - fear chokes me, suffocates me.
I don't belong to anybody, loneliness drags me into oblivion.

I don't know my name and where I come from,
where I will find a safe shelter.
My handbag, the guardian of privacy, shut its mouth.

I have no documents.
I have no money.
Keys to an unknown door glitter.

A touch of an angel woke me up.
Regained consciousness shouts out my name.
I repel a bad dream from under my eyelids.

# 20. కోల్పోయిన సమాచారం

చలిగాలి వెంటరాగా నేనొక ఖాళీ వీధిలో నిలబడ్డాను
కాగితం ముక్కలు, చెత్తా ఎగుర్తున్నాయి గాలిలో
వానచుక్కలు నా ముఖాన్ని, చేతుల్ని ఈడ్చికొడ్తున్నాయి.

చీకటి మేల్కొల్పింది పక్క ఇళ్ల కిటికీలను
వాటి పసుపు కళ్లు నావంక చూస్తున్నాయి శత్రుత్వంతో
నేనింటికి వెళ్లడం లేదు, అన్ని చిరునామాలూ అపరిచితాలే

భయపడ్డ కాకుల గుంపులా నా తలనిండా ఆలోచనలు
నాకేదీ గుర్తుకు రావడం లేదు, భయం నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది
నేనెవరికీ చెందను, ఒంటరితనం నన్ను లాక్కెళ్లుతున్నది మరపులోకి

నాపేరు, నేనెక్కడి నుంచి వచ్చానో నాకు తెలియదు
నాకెక్కడ దొరుకుతుంది సురక్షితమైన ఆశ్రయం
నా చేతిసంచి-గోప్యతా స్థావరం-నోరు మూసుకున్నది

నా దగ్గర ఆధార పత్రాలు లేవు
డబ్బు లేదు
తెలియని తలుపు తాళంచెవులు మాత్రం మెరుస్తున్నాయి

ఓ దేవదూత స్పర్శ మేల్కొల్పింది నన్ను
చేతన మేల్కొని నాపేరు పిలిచింది
నా కనురెప్పల అడుగున కదుల్తున్న పీడకలను విసిరికొట్టాను.

**- రెనాటా పాసినా కోసం**

# Crying Angel

I saw an angel in my dream,
as he turned his tear-stained face.

Love burned at the stake. Hatred set the fire.
Its stinging tongues annihilated goodness and mercy.
The ashes of hopes and dreams fell down,
they turned into gray dust.
Nothing was left but pain and suffering of the survivors.

Fear lived in the ruins of the abandoned houses ,
Despair played on the cello a long, whining melody,
or maybe it was just the wind, which howled and whirled.
It blew away along the empty streets
the paper tears of torn books
It opened widely the mutilated windows and the doors,
leading to nowhere.

Silence - the companion of death,
muted the complaints in the dead mouths.
Delicate and fragile human bodies returned to the earth,
they turned to dust.
The grass healed the wounds - the deep craters,
left by bombs,
The compassionate rains washed them gently.

The moon, like an enormous pendulum,
Told the time and measured vanishing.

# 21. దుఃఖిస్తున్న దేవదూత

కలలో చూసాను నేనొక దేవదూతను
కన్నీరు నిండిన వదనాన్ని అటువేపుకు తిప్పుకున్నాడతడు.

ప్రేమ నిట్టనిలువుగా దహించబడింది, ద్వేషం రగిల్చిందా అగ్నిని;
మంచితనాన్ని, కరుణను మండే అగ్నినాలుకలు మసి చేసాయి
ఆశల, స్వప్నాల బూడిద నేలపై పడింది రాశులుగా
బూడిదకుప్పలు నల్లటి ధూళిగా మారినాయి
బతికినవాళ్లకు బాధలు, దుఃఖం తప్ప ఏమీ మిగల్లేదు.

పాడుబడిన ఇళ్ల శిధిలాల మధ్య నివసిస్తున్నది భయం
నిరాశ పాడుతున్నది వాయులీనంపై దీర్ఘ విషాద స్వరం
అది గాలి అల కావచ్చు, సుళ్లు తిరుగుతూ వేస్తున్నది ఊళలు.
ఖాళీ వీధులగుండా వీస్తున్నది వేగంగా,
చిరిగిన పుస్తకాల కాగితపు కన్నీళ్లను ఎగరేస్తూ,
గాయపడిన కిటికీ, ద్వారాల తలుపుల్ని తెరుస్తున్నది చప్పుడు చేస్తూ...

నిశ్శబ్దం – మృత్యువుకు సహచరి
చచ్చిన నోళ్ల ఫిర్యాదులను నొక్కివేస్తున్నది
కోమలమైన, మృదుదేహాలు నేలలో ధూళిగా మార్తాయి
పచ్చిక గాయాలను మానుస్తుంది – బాంబులు పడ్డ గోతుల్ని
దయగల వాన వాటిని కడుగుతుంది.

చంద్రుడు గతితప్పిన లోలకంలా
సమయమెంతో చెప్పి కాలాన్ని కొలుస్తూ అదృశ్యమైనాడు.

## Celebrity

At night a dream rolled out quietly under my eyelids,
Morpheus took me by the hand and led me to the red carpet.
The way to fame was brightly lit by hundreds of flashes.
“Here she is !” I heard the cheers
full of admiration behind my back.
I had to stop every moment and bow gracefully.

World was in awe over my beauty,
I had pretty breasts, long legs
and my thighs had the wonderful line.
Hordes of specialists
are working on the unimpeachable image.
Elegant creations, sophisticated makeup are my everyday.
Only my looks are important,
people are not interested in my thoughts.

The beauty worthy of Olympic goddess undertakes,
I do not exceed the limits of relentless scales.
The mismatched shoes to dresses
evoke protests in the press,
Disheveled hair or a pimple on the nose
disappoint admirers.
Unforgivable sins are wrinkles, gray hair.

Each step is observed
by thousands of eyes of curious passers-by,
just for me the paparazzi hang like ripe fruits on the trees.
Millions of people dream about a luxurious existence.
I live in the public eye, I am not allowed to be myself,
no one is interested in the feelings of an ordinary girl

# 22. ప్రముఖ అతిథి

నా కనురెప్పల కింద ఒక వల కదలాడింది గతరాత్రి
నిద్రాదేవత-మార్ఫియస్ నా చేయి పట్టుకుని ఎర్రతివాచీపై నడిపించాడు
వందలాది ఫ్లాష్‌లైట్లతో కీర్తిపథం వెలుగుతున్నది
'అదుగో ఆమె' - హర్షధ్వానాలు మార్మోగాయి
క్షణక్షణం ఆగుతూ వినయంగా నమస్కరించాను

ప్రపంచాన్ని విస్మయంలో ముంచిన అందం నాది
చక్కని వక్షోజాలు, పొడుగాటి కాళ్లు
అందంగా సొగసుగా ఉండే పిరుదులు,
నిపుణులనేకురు నా సౌందర్యాన్ని
ఇనుమడింపజేసేందుకు పనిచేస్తారు
ముఖవర్ఛస్సు, దేహ లావణ్యాన్ని పెంపొందించే
దినుసులనేకం వినియోగిస్తారు
నా సౌందర్యం ముఖ్యం వాళ్లకు, నా ఆలోచనలతో పనిలేదు.

ఒలింపిక్ దేవతల అందానికి దీటైనది
చక్కని ఒడ్డూ, పొడుగూ, రూపలావణ్యాలు నా స్వంతం;
నా కాలిజోళ్లు నా దుస్తులకు
అనుగుణంగా లేకుంటే అదవుతుందొక వార్త!
చెరిగిన శిరోజాలు, ముక్కుమీద మొటిమ
గాయపరుస్తుంది నా అభిమానులను
ముఖం మీద ముడతలు, తెల్లవెంద్రుకలు క్షమించరాని పాపాలు

నా ప్రతి అడుగూ పరిశీలనలో ఉంటుంది
వేలాది కళ్లు వాటిని గమనిస్తుంటాయి;
చెట్లమీద పండి రాలిపడబోయిన పళ్లలా,
నిత్యం పేపరాజ్జి-లేఖకులు నా చుట్టుపక్కల వేలాడుతుంటారు
మిలియన్ల జనం అభిలషించే విలాసవంతమైన జీవితం
జనం కళ్లలో నివసిస్తాను, నేను నేనుగా ఉండలేను
ఒక సాధారణ బాలిక భావాలపై ఎవరికీ ఉండదు పట్టింపు.

# Portrait

*For John Guzlowski*

The key has not ground in the door for a long time.
I cannot hear familiar steps in the corridor.
Silence invades every space of life.
It pours out like suffocating sticky humid air.

Things have retained the memory
of moments shared together.
In the hall the evenly placed slippers doze.
A bookmark waits for
the further development of the action.
The mobile phone retained the tender words.

I stand in the window motionless.
The frame limits the space of the sky.
Time paints a portrait on a white cloud.
It is called - “anticipation”

## 23. చిత్రం

చాలాకాలం పాటు ఆ తలుపుకు తాళంచెవి అవసరం రాలేదు
నడవలో పరిచితమైన అడుగుల చప్పుడు వినలేదు
జీవితంలోని ప్రతి ప్రదేశాన్ని మౌనం ఆక్రమించింది
ఊపిరి నాపు ఉక్కబోసే గాలిలా అది కురుస్తున్నది.

పంచుకున్న క్షణాలను గుర్తుంచుకున్నాయి వస్తువులు
వసారాలో చెప్పులు పడుతున్నాయి కునికిపాట్లు
జరగాల్సిన క్రియకోసం పుస్తకచిహ్నం వేచి ఉన్నది
మొబైల్‌ఫోన్‌లో మోహవాక్యాలు దాచబడినవి.

కిటికీలో నేను నిలబడ్డాను చలనరహితంగా
ఆకాశపు ప్రదేశాన్ని ఫ్రేమ్ ఆపుతున్నది
తెల్లటి మబ్బు మీద కాలం చిత్రాన్ని గీస్తున్నది
దాని పేరు– 'ఆశాభావం' –

**– జాన్ గజ్‌లొవ్‌స్కి కోసం**

# The Wonders of the World

I have never been to Hawaii.
Not for me, do the palm trees dance in the wind,
The sun's rays do not caress my skin,
The hot magma does not flow from the heart of the Earth.

I have not seen colored hummingbirds
hanging like living jewels on the flowers.
The exotic and beautiful butterflies,
Similar to the fans of the Japanese geisha,
do not fly around me.

I have not climbed the steps of the ancient pyramids.
I have not seen the treasures of the pharaohs
And the huge Temple of Amun.
I cannot dance the Spanish flamenco
And I am not enveloped in a delicate, Indian sari.

The Amazon does not open the gate to the green paradise
And ruthless tundra does not lead to the white hell.
The ocean does not show its underwater treasury
And dolphins do not play on the backs of the waves.

I have not met a happy eternal love,
But this does not mean that it does not exist.

# 24. ప్రపంచపు వింతలు

హవాయికి వెళ్లలేదు నేను ఏనాడూ,
నాకోసం కాదు, పామ్ చెట్లు గాలికి ఊగేది,
సూర్యకిరణాలు నా చర్మాన్ని తాకలేదు
భూహృదయం నుంచి ఉష్ణ 'మాగ్మా' ద్రవం వెలువడలేదు.

నేను వివిధ వర్ణ పాలపిట్టలను
పూలపై మణుల్లా ప్రకాశిస్తున్న వాటిని చూడలేదు
అద్భుతమైన, అరుదైన సీతాకోకచిలుకలు
జపనీస్ గీషాల విసనకర్రల్లా ఎగరడం గమనించలేదు.

ప్రాచీన పిరమిడ్లను నేనధిరోహించలేదు
'ఫారో'ల నిధులను, అమున్ దేవాలయాన్ని నేను చూడలేదు
నాకు స్పానిష్ 'ఫ్లెమింగో' నృత్యం రాదు
ఇండియన్ చీరలో నేను శోభించలేదు.

అమెజాన్ తన హరిత స్వర్గ ద్వారాన్ని నాకై తెరవలేదు
శ్వేతనరకంలోకి క్రూర టుండ్రా నన్ను నడిపించలేదు
సముద్రం తనలోని నిక్షిప్త నిధుల్ని చూపించలేదు
అలల వీపుపై డాల్ఫిన్‌లు ఆటలాడడం కానరాలేదు.

నేను శాశ్వత ఆనందదాయకమైన ప్రేమను చూడలేదు
కాని, దాని అర్థం అది లేదని కాదు.

# Tree and I

*For Jeffrey S Copeland*

with my body, I am near to the roots
with my thoughts, I reach the longest branches
I soar towards the sun
I caress the green canopy

the tree records years in its rings
warm-cold, dry-wet
and I record emotions on a piece of paper
sadness-joy, love-loneliness

we are dear to each other
often, I embrace its trunk
maybe it will remember the touch of my hands
rustle with memories.

# 25. చెట్టు-నేను

నా శరీరంతో నేను వేళ్లకు దగ్గరగా ఉన్నాను
నా ఆలోచనలతో చిటారుకొమ్మలకు చేరుతున్నాను
సూర్యుడి వేపు ఎగిసి
ఆకుపచ్చ పందిరిని కౌగిలిస్తాను

నా చెట్టు తన వలయాలతో ఆయుస్సును వెల్లడి చేస్తుంది
వేడి–చలి, పొడి–తేమ,
నేను నా ఉద్వేగాలను ఒక కాగితంపై భద్రపరుస్తాను
విచారం–ఆనందం, ప్రేమ–ఒంటరితనం

మాకు ఒకరంటే ఒకరికి ఎంతో యిష్టం
తరచుగా, నేను కౌగిలించుకుంటాను చెట్టు మొదలును
అది నా కర స్పర్శను గుర్తుంచుకుంటుంది
జ్ఞాపకాలతో గలగలలాడుతుంది.

**– జెఫ్రీ యస్. కొపిలాండ్ కోసం**

## On the Wedding Day

They came to a wooden village church,
she in a borrowed dress, its white sprinkled grey by time,
he in his elder brother’s suit.
Both beautiful and young, ready to grapple with fate.
They vowed love in voices trembling with emotion,
faith and hope sealed the solemn words.

They took for witnesses the wind playing the wedding march,
linden leaves in the gallery of windows
and the rain crying with happiness.
Single drops glistened on colourful stained glass,
like precious jewels presented by the wedding guests.
Rays of the sun gave as a gift the bright shine
to the wedding rings,
the promises of faithfulness and support in difficult times.

“Nobody but you,” whispered their eyes in silent admiration.
“Always together,” confessed two fluttering hearts.
“It does not matter what you have, but who you are,”
stated reason.
They met in a temple to enter the shared path.
The moment crowned the beginning of a new time.

# 26. పెళ్లిరోజు

వాళ్లు చెక్కతో చేయబడిన చర్చి వద్దకు వచ్చారు
అద్దె దుస్తులలో ఆమె, తెల్లటి వస్త్రంపై కాలపు మాసిన మరకలు
అతడు తన అన్న సూటు ధరించాడు
ఇద్దరూ యవ్వనంలో ఉన్నారు, సుందర రూపాలే,
విధితో పోరాటానికి సిద్ధంగా,
ఉద్వేగంతో వణుకుతున్న గొంతులతో ప్రేమ ప్రమాణాలు చేసారు
నమ్మకం, ఆశ పవిత్ర పదాలను ముద్రవేసాయి

పెళ్లి ఊరేగింపులా కదుల్తున్న వాయు వీచికలు
కిటికీల వద్ద ఉన్న లిండెన్ ఆకులు సాక్షులు
వర్షం ఆనందంగా తన హర్షాన్ని తెలిపింది.
రంగురంగుల గాజుతలుపులపై నీటిచుక్కలు మెరుస్తున్నాయి
అతిధులు కానుకలుగా ఇచ్చిన ప్రశస్త ఆభరణాలవలే,
సూర్యకిరణాలు పెళ్లి ఉంగరాలపై పడి ప్రకాశింపచేసాయి.

'ఎవరూ లేరు నీవు తప్ప' –గుసగుసలాడినాయి కళ్లు మౌనంగా మెచ్చుకుంటూ

'ఎప్పటికీ కలిసే ఉందాం' –అన్నాయి కొట్టుకుంటున్న గుండెలు
'నీకేమున్నది కాదు, నీ వెవరన్నది ముఖ్యం' –అన్నది కారణం
దేవాలయంలో కలిసారు, కలిసి నడిచే దారిలో ప్రవేశించారు
ఆ క్షణం కొత్తకాలపు ప్రారంభానికి కిరీటాన్ని తొడిగింది.

# Passenger

The sad expression on her face added to her years.
The corners of the mouth forgot how to smile.
Her eyes lost their glow and she stared blankly.

Worries and gloomy thoughts carved
A few deep furrows on her forehead
Grief painted her hair white.

We sat opposite each other
Near, but from two different worlds
- A chance meeting on a train.

The thoughts run in the rhythm of the wheels' clatter.
Passing hours changed the landscape.
The string of stations brought us closer to the journey's end.

I saw you on the platform.
You held a rose.
She passed us by.

She barely managed to pull a large suitcase.
Small wheels jumped and whined shrilly.
She was absorbed by the night and hopelessness.

# 27. ప్రయాణీకురాలు

ఆమె వదనంలో గూడుకట్టుకున్న విచారం ఆమె వయస్సును మరింత పెంచింది
ఆమె పెదాల చివరలు మరచిపోయాయి నవ్వును
కళ్లు కాంతిని కోల్పోయాయి, శూన్యంలోకి చూస్తున్నదామె

దిగుళ్లు, మబ్బులు పట్టిన ఆలోచనలు
ఆమె నుదుటిపై చెక్కినాయి లోతైన చాళ్లను
దుఃఖం ఆమె శిరోజాలను తెల్లబరచింది

మేం ఇద్దరం ఎదురెదురుగా కూర్చున్నాము
దగ్గరగానే, కాని, రెండు విభిన్న ప్రపంచాల నుంచి
– అనుకోకుండా కలుసుకున్నాం ట్రెయిన్‌లో

చక్రాల లయాత్మక రొదలో ఆలోచనలు పయనిస్తాయి
గంటలు గడుస్తుంటే బయట దృశ్యాలు మారుతున్నాయి
స్టేషన్ల వరుస దాటి ప్రయాణపు ఆఖరి మజిలీ వచ్చింది

నిన్ను నేను ప్లాట్‌ఫారం మీద చూసాను
నీవొక గులాబిపువ్వును పట్టుకుని ఉన్నావు
ఆమె మనల్ని దాటి వెళ్లిపోయింది

పెద్ద సూట్‌కేస్‌ను అతికష్టం మీద లాక్కువెళ్తోంది,
చిన్ని చక్రాలు గంతులేస్తూ, మూలుగుతూన్నాయి,
చీకటిలో, నిరాశలో కలిసిపోయిందామె.

## Woman in Red Dress

*For Maureen Clifford*

She went out to the balcony,
Stood for a moment and lit a cigarette.
The wind scattered her hair amidst a wisp of blue smoke.
Her dress fluttered like a banner on the barricades.

She threw herself into the arms of the wind,
To meet with the earth.
She glided down at the rate of gravity.
The purple flower blossomed on the concrete sidewalk.

Terrified someone shouted.
The siren of an ambulance cut the silence.
She was lying on the shield -
Winning many battles she lost the war.

Life went on, continuing its rhythm.
It bypassed her.

# 28. ఎర్రటి దుస్తుల్లో ఆమె

ఆమె బాల్కనీలోకి వెళ్లింది
ఓ క్షణం నిలబడి సిగరెట్ వెలిగించింది
నీలిపొగ మధ్య కదుల్తూ గాలి ఆమె శిరోజాలను కదిలించింది
అడ్డంకుల మీద ఉన్న పతాకలా ఆమె దుస్తులు రెపరెపా కొట్టుకున్నాయి

ఆమె తనను తాను గాలిలోకి విసిరేసింది
నేలతో కలవాలని
భూమి ఆకర్షణా శక్తితో దిగువకు జారింది
కాంక్రీట్ కాలిబాటపై ఊదాపుష్పమొకటి పడి ఉన్నది

భయంతో ఎవరో అరిచారు
అంబులెన్స్ సైరస్ నిశ్శబ్దాన్ని కోస్తూ వచ్చింది
కవచంపై పడి ఉన్నట్లు ఆమె కనిపించింది
ఎన్నో యుద్ధాలు గెలిచినా ఆఖరియుద్ధంలో ఓడిపోయింది.

జీవితం సాగిపోతూనే ఉంటుంది తనదైన లయలో
అది ఆమెను తప్పించుకుని వెళ్లింది.

**– మౌరిన్ క్లిఫ్ఫర్డ్ కోసం**

# Encounter With a Stranger

*For Eva Bengtsson*

We collided at the speed of light
And we stood, amazed.
This was such an unexpected meeting.
In the terms of logic it was hardly possible.

Maybe
We met in a bar at the different tables,
We passed indifferently on a street,
We sat silently next to each other on the subway.

Certainly
We exchanged a few controversial views
And revealed some secret thoughts and dreams.

The honest conversation is easier
With a person without a face

# 29. అపరిచితుడితో సమావేశం

మేము కాంతివేగంతో ఢీకొట్టుకున్నాం
అలా నిలబడి ఆశ్చర్యపోయాం
ఇది అనుకోని సమావేశం
తార్కికంగా సాధ్యపడనిది

బహుశా
బార్‌లో వేర్వేరు టేబుల్స్ వద్ద కలిసి ఉండవచ్చు
వీధిలో నిర్లిప్తంగా దాటిపోవచ్చు
భూగర్భ మార్గంలో పక్కపక్కనే కూర్చుని ఉండవచ్చు

ఖచ్చితంగా
కొన్ని విభిన్న వాదనలను వినిపించుకుని ఉంటాము
కొన్ని ఆలోచనలను, కలలను తెలియబరచుకుని ఉంటాము

నిజాయితీతో కూడిన సంభాషణ
ముఖం లేని మనిషితో చాలా సులభం

*– ఈవా బెంగ్‌టస్సన్ కోసం*

# Beautiful Girl

She stopped on the street, looked around.
Slim and slender like a palm tree,
She almost reached the sky in her high heels.
She climbed high - above mediocrity .

Wind played with strands of her hair and short dress.
Delicate smile lit her face, gave her beauty
“Here is a woman from songs of King Solomon”
I thought with admiration and envy.

She attracted the eyes of many passers-by.
Her restless beauty stole the men’s thoughts.
I saw my reflection in a shop window,
And her picture in your eyes.

## 30. అందమైన బాలిక

ఆమె వీధిలో ఆగి చుట్టూరా చూసింది
సన్నగా పొడుగ్గా పామ్ చెట్టులా ఆమె
హైహీల్స్ వేసుకుని ఆకాశాన్ని తాకుతున్నట్లుంది
ఆమె మధ్యస్థతను దాటి పైకెగసింది

గాలి ఆటలాడుతున్నది ఆమె శిరోజాలతో, కురచ దుస్తులతో
సన్నటి చిరునవ్వు ఆమె వదనానికి శోభనిచ్చింది
'సొలొమాన్ ప్రభువు పాటలలోని యువతి ఆమె'
అనుకున్నాను నేను అసూయ, మెప్పుకోలుతో

దారినపోయేవాళ్ల కళ్లు ఆమెవేపే ఆకర్షింపబడినాయి
అలసట ఎరుగని ఆమె సౌందర్యం మగవాళ్ల ఆలోచనలని కొల్లగొట్టింది
నేను షాపు కిటికీలో చూసాను నా ప్రతిబింబాన్ని
నీ కనులలో ఆమె చిత్రాన్ని...

# Strangers in the Bar

In the morning the night narrowed her tired eyes.
She hid the silver stars in her furled black wings.
Rosy-fingered Aurora painted stripes on the gray sky,
a chorus of awakened birds greeted the new day.

Dawn found them in the road side bar
- a fragile girl in her femininity, and an old man.
Life paused for a bit and it froze after the next drink.
A moment of spontaneity
removed the masks from their pale faces.

She cried of her sorrow in front of a stranger.
She spoke about her disappointments
and pain over the loss of love.
The tears washed her wounds,
they brought much needed relief.
The mascara flew black like a meandering river on her face.

He listened to the confessions of this young woman.
Venus brought down the curtains of her thoughts,
as she revealed her deeply hidden secrets
and unwanted memories.

He lit another cigarette and was wrapped up in the smoke.
Later he flicked the ash and noticed for the first time
the brightened landscape awakened by the bustling of life
- the rising sun placed its kisses even on the graves.

# 31. బార్‌లో అపరిచితులు

ఉదయాన ఆమె అలిసిన కనులను సన్నబరచింది రాత్రి,
మూసిన నల్లటి రెక్కలలో ఆమె దాచిపెట్టింది వెండి నక్షత్రాలను,
బూడిదరంగు ఆకాశంపై గులాబి అంగుళిల అరోరా ఎర్రచారలు గీసింది
మేలుకున్న పక్షులు నూతన దినానికి స్వాగతగీతం గానం చేసాయి.

సాయంసంధ్య వేళ వాళ్లను కనుగొన్నది దారిపక్కన ఉన్న బార్‌లో
సుకుమార కన్యక – ఓ వృద్ధుడు
కాలం కాసేపు ఆగింది, తరువాత గడ్డకట్టింది మధుసేవనలో
ఓ ఉద్విగ్నక్షణం వారి ముఖాల మీది మాస్కులను తీసివేసింది

అపరిచితుడి ముందు ఆమె వెళ్లబోసింది తన దుఃఖాన్ని,
తన నిరాశలను, ప్రేమ వైఫల్యపు బాధను తెలియజెప్పింది,
కన్నీళ్లు ఆమె గాయాల్ని కడిగాయి, కాస్త ఊరట దక్కిందామెకు.
కంటికాటుక వంపుల నదిలా ఆమె ముఖంపై ప్రవహించింది.

అతడు ఆమె వాంగ్మూలాన్ని విన్నాడు
ఆమె ఆలోచనలపై వీనస్ దేవత తెరలను కప్పింది
ఆమె చూపించింది తన నిగూఢ రహస్యాలను
వద్దనుకున్న జ్ఞాపకాలను.

అతడు మరో సిగరెట్టు వెలిగించాడు, పొగ అలుముకున్నది అతడి చుట్టూరా
బూడిదను దులిపి, చుట్టూ పరికించాడు
అంతటా జీవం తొణికిసలాడుతున్నది
ఉదయించిన సూర్యుడు వెలయిస్తున్నాడు తన ముద్దులను అంతటా,
చివరకు సమాధులపై కూడా...

# The Internet Romance

He awakened hope inside her,
and she believed in a lucky lot.
Once again, she felt beautiful,
desirable - the contemporary Queen of Sheba.
For her,
the flowers bloomed in the Hanging Gardens of Babylon,
Roses diffused their intoxicating perfume,
and the nightingales sang at night.

The stars foretold happiness,
the moon plated her dreams with silver.
In the mornings she would find a cup of coffee
in the online chat,
And a magnificent bouquet of flowers
with an attached love letter.
Magic carpets fell at her feet, and silks enveloped her.

He left without a word,
melted into the ether like every mirage.
She awoke when he sent a bill for the time they spent
together.

# 32. అంతర్జాల ప్రేమ

అతడు రేపినాడు ఆశలు ఆమెలో
ఆమె నమ్ముకున్నది తన అదృష్టాన్ని
మరల తాను అందగత్తెనని,
రాణి షేబాలా రాణిస్తానని అనుకున్నది
ఆమె కొరకు
బాబిలోన్ వేలాడే తోటల్లో పూలు పూచాయి
గులాబీలు తమ మత్తైన పరిమళాల్ని పంపాయి
రాత్రివేళల నైటింగేల్ పక్షులు గానం చేసాయి

నక్షత్రాలు ఆనందాన్ని జోస్యం పలికాయి
చంద్రుడు ఆమె స్వప్నాలను వెండి దారాలతో నేసినాడు
ఉదయాన ఆన్‌లైన్ సంభాషణలో
ఆమెకో కప్పు కాఫీ కానవచ్చేది,
అద్భుతమైన పుష్పగుచ్ఛమూ
దానితోపాటు ఓ ప్రేమలేఖ
ఆమె పాదాల వద్ద మంత్రతివాచి, సిల్కు వస్త్రాలు ఆమె దేహాన్ని కప్పేవి

ఒక్కమాట చెప్పకుండా వెళ్లిపోయాడతడు
మరీచికలా మాయమైనాడు
ఆమె మేల్కొన్నది ఇద్దరూ కలిసి గడిపిన కాలానికి
అతడు బిల్లు పంపినపుడు...

## Wasted Moments

there were no words in the marriage vow
about curses
suffering
and humiliation

a lack of good feelings
slew her faith in the man
powerlessness and fear
poisoned the following years

the hopes were broken
like a tree during strong storm
the crippled trunk and twisted branches
without leaves remained

they forgot what tolerance
and the miracle of love mean
their days were empty
and nights were gloomy

# 33. వృధా క్షణాలు

పెళ్లినాటి ప్రమాణాలలో ఈ పదాలు లేవు
తిట్ల గురించి,
బాధ గురించి,
అవమానాల గురించి;

మంచి భావాలు లేకపోవడమనేది
ఆమెకు మనిషిపై ఉన్న నమ్మకాన్ని నరికేసింది
నిస్సత్తువ, భయం
తరువాత సంవత్సరాలను విషమయం చేసాయి.

ఆశలు త్రుంచివేయబడినాయి
తీవ్ర తుఫాను తాకిడికి నేలమట్టమైన చెట్టులా
వంపుతిరిగిన మొదలు, మెలితిరిగిన కొమ్మలు
ఆకులు లేకుండా మోడులా

సహనమంటే ఏమిటో మరచిపోయారు వాళ్లు
ప్రేమ అనే అద్భుతాన్ని కూడా
వాళ్లరోజుల్లో శూన్యం నింపబడింది
రాత్రులు చీకటిలో గడచిపోయాయి.

# Child's Drawing

Days separated them, nights did not unite.
They did not notice the moment,
When words passed away.

The wedding rings, lighter than fluff, flew far away.
Metal deprived of love has the value of scrap.
It crumbles when tense emotions reach the bottom .

They forgot that nature cares only for procreation
And happy marriage is out of its reach.
The Mantra of everyday life stifled their passion .
It burned down the last sparkles in their eyes
And the desire to be together .

The patchwork child draws everything twice .
Two suns shine in its picture
And sewn up parents stand by two houses.
A lonely figure stands on a narrow path
Linking those two worlds.
A heart must break to divide into two.

# 34. పసితనపు బొమ్మలు

పగళ్లు విడదీసాయి, రాత్రుళ్లు కలపలేదు
వాళ్లు గమనించలేదు
మాటలు వెళ్లిపోయిన క్షణాన్ని

దూదికన్న తేలికైన పెండ్లి ఉంగరాలు ఎగిరిపోయాయి దూరంగా
ప్రేమ లోపించిన లోహం పొందుతుంది తుక్కు విలువను.
గాఢ ఉద్వేగాలు అడుగుకు చేరినపుడు అది ముక్కలవుతుంది

ప్రకృతి పునరుత్పత్తి మాత్రమే కోరుకుంటుందని మరచిపోయారు వాళ్లు
సంతోషకరమైన వివాహం దానికందుబాటులో లేదు
ప్రేమ ఉద్వేగాన్ని దైనందిన జీవిత మంత్రాలు మొద్దుబరచాయి
వాళ్ల కళ్లలోని ఆఖరి మెరుపులు కాలిపోయాయి,
కలిసి బతుకుదామన్న ఆశతో సహా!

పసిపిల్లలు గీసే బొమ్మల్లో అన్నీ రెండు రెండు ఉంటాయి
ఇద్దరు సూర్యుళ్లు ప్రకాశిస్తుంటారు
తల్లిదండ్రుల పక్కన రెండిళ్లు
ఇరుకు వీధిలో ఒంటరిగా ఒక రూపం
ఆ రెండు ప్రపంచాల్ని కలుపుతుంటుంది
రెండుగా విడిపోవాలంటే హృదయం పగలాలి.

## The Immigrant

I wander through the streets of European cities
in search of a better tomorrow

I learn new languages, customs
I want to merge into the colorful crowd

in the world of people, I learn the art of survival
in the world of animals, I would be a chameleon

in the depth of my eyes,
I shall retain the azure of the Polish sky
the green of the woods and the eternal longing

# 35. వలసజీవి

యూరప్ పట్టణ వీధుల్లో సంచరించాను
శుభప్రదమైన రేపటి రోజుకై అన్వేషిస్తూ–

కొత్త భాషలు, ఆచారాలు నేర్చుకున్నాను
రంగుల గుంపులో కలిసిపోవాలనుకున్నాను

జనుల ప్రపంచంలో నేర్చుకున్నాను జీవనకళ,
జంతు ప్రపంచంలో మారతాను ఊసరవెల్లిగా

నా కనుల లోతుల్లో
పోలిష్ ఆకాశపు నీలిరంగు నిముద్చుకున్నాను
అడవుల ఆకుపచ్చదనాన్ని, శాశ్వత విరహాన్నీ–

## The Next Chance

Carmine roses bloom in the midst of winter,
Drowsy violets peak from under leaves
And daisies stand white in the grass.
The sun heats the earth
And brightens short days with a warm glow.

I notice tenderly embraced lovers in a park.
Gracious fate gives them one more chance
For an unexpected meeting.
Eyes, surrounded by rays of wrinkles, laugh.
Wind ruffles hair, tosses delicate
Silver threads of gossamer.

And so, unannounced, tardy love arrived
They have the choice of a new path,
Maybe a last chance for happiness.
Life took away their naive faith
And burned away old feelings.
It left them some dreams
And much hope for a better tomorrow

They are lost in thoughts
Doubts and fears spring up
From the shadows like ghouls
The head says: no....it’s not worth it....think it over.
The heart says-yes...go forwards...fall in love..

Nature has stopped the hands of the clock.
Red hearts bloom.

# 36. తరువాత అవకాశం

శీతాకాలం మధ్యలో పూస్తాయి కార్మైన్ గులాబీలు
ఆకుల చాటునుంచి చూస్తుంటాయి మగతనిద్రలో వయొలెట్లు
చేమంతులు తెల్లగా పచ్చగడ్డిలో తలలెత్తుతాయి
సూర్యుడు నేలను వేడెక్కిస్తాడు
వెచ్చటి వెలుగుతో హ్రస్వదినాలను ప్రకాశింపజేస్తాడు.

పార్కులో గాఢంగా కౌగలించుకున్న ప్రేమికుల జంటను చూసాను నేను
దయగల విధి వారికి మరొక్క అవకాశం ఇచ్చింది
అనుకోని సమావేశానికి.
కళ్లు, తమచుట్టూ ముడతలతో, విరగబడి నవ్వాయి
గాలి శిరోజాలను దువ్వింది,
బూరుగ దూదిపింజల వెండి దారాల్ని ఎగరేసింది.

చెప్పాపెట్టకుండానే బద్ధకంగా ప్రేమ వచ్చింది
వారికి కొత్తదారి కనిపించింది
బహుశా సంతోషానికి ఆఖరి అవకాశం కావచ్చు
జీవితం వారి నుంచి నమ్మకాన్ని తొలగించింది
పాత ఉద్వేగాల్ని కాల్చివేసింది
వారికి కొన్ని కలల్ని మిగిల్చింది,
శుభప్రదమైన రేపటి కొరకు ఎంతో ఆశను.

వాళ్లు మునిగారు దీర్ఘాలోచనలో
సంశయాలు, భయాలు తలలెత్తాయి
దయ్యాల్లా నీడల నుంచి
తల అంటుంది... వద్దు... అంత అర్హత లేదు... ఆలోచించు!
హృదయం అంటుంది... అవును... వెళ్లు... ప్రేమలో పడు!

కాలం ఆపింది గడియారపు ముల్లను
వికసించాయి ఎర్రటి హృదయాలు రాగరంజితమై!

# City of My Childhood

*For Donald Odom Jr*

Far in the North, where the dark-eyed Neva River
spills its cold waters, and a June day has no end,
the city of my childhood sprang up on the marsh.

In a dream-like longing, I return to the granite boulevards,
I marvel at the white-and-green facades of the palaces,
and the golden domes of the churches,
glistening against the cool sky.

I hear clatter of horses' hooves, and see a bronze horseman,
traversing each night the broad prospects, and vast plazas.
With one leap, overcoming the chasm under the drawbridge.

I pass by elegant, French-style houses and gardens.
The riches of the age of the tsars added to their brilliance,
their proud beauty.
The old capital of the empire never surrendered,
never knelt down.

I believe that I will return here once more,
when fate reveals a magnanimous face.
I shall see the Maple, planted with a childish hand,
reach the clouds.
I shall timidly peer into the windows of the house
on Toreza Street.

## 37. నా చిన్నప్పటి నగరం

సుదూరంగా ఉత్తరాన, నల్లకళ్ల నేవా నది
శీతల జలాల్ని విరజిమ్మే చోటున, దీర్ఘపు జూన్ దినాల్లో
చిన్నప్పటి నా నగరం చిత్తడి నేలల్లోంచి చివ్వున లేచింది

స్వప్న విరహావస్థ, ఆ సువిశాల గ్రానైట్ వీధులు
రాచభవనాల తెలుపు ఆకుపచ్చ ముఖ భాగాలు
చర్చి దేవాలయాలపై స్వర్ణ గోపురాలు
చక్కటి ఆకాశంలో మెరుస్తూ...

గుర్రపు గిట్టల చప్పుళ్లు, కంచు లోహనిర్మిత అశ్వికుడు
జార్ రాజుల నాటి వైభోగాలు, సంపదలు, సొబగులు
పాత రాజధాని ఎవరికీ తలవంచలేదు, మోకరిల్ల లేదు.

నేను మరల అక్కడకు వెళ్తానని నమ్ముతున్నాను
విధి అంతులేని దయావదనంతో అలరారుతున్నపుడు
నేను చూస్తున్నాను, చిన్నారి చేతులతో నాటిన మేపుల్ మొక్క
పెద్ద చెట్టుగా మబ్బుల్ని తాకుతూండడం,
టొరెజా వీధిలోని ఇంటి కింటికీలోంచి బేలగా తొంగిచూస్తున్నాను.

***–డొనాల్డ్ ఒడమ్ జూనియర్ కోసం***

# Familial Reunions

*For Beth Levin*

we arrive in our childhood home
my sisters-nomadic Swallows
return each year to the familial nest
they pay no heed to the difficulties of a far journey

we reminisce
until the hour of lilac clouds
swathed in the green cool of the Linden tree
and honeyed scent of flowers

the wind strumming the branches
and the curious sun
peeking through the canopy of the enormous tree
listen to the conversations

we know that we must part in the fall
I will find shelter in a distant city
black-and-white birds will go south
they will slash another azure sky

several months will pass
the sun will draw trails in the sky
it will offer strength to spreading wings
it will send an invitation to return

we will meet again
we will survive successive troubles
strengthened by the energy of the place
in which everything begun

# 38. కుటుంబ కలయికలు

మేం మా చిన్నప్పటి ఇంటికి వచ్చాము
మా సోదరీ సమానులు- సంచార స్వాలో పక్షులు
ప్రతి ఏడాది గూటికి చేరుకుంటాయి
సుదూర ప్రయాణం గురించి చింతపడవవి.

మేం తలపులలో మునిగిపోతాం
మబ్బులు ఊదారంగులోకి మారే ఘడియ వరకూ
లిండెన్ వృక్షపు ఆకుపచ్చ చల్లదనంలో తడుస్తూ
పూల తేనెలూరు పరిమళాలలో మునుగుతూ

గాలి కొమ్మలతో బాజాలు మోగిస్తున్నది
సూర్యుడు ఆసక్తితో చెట్ల పందిరిలోంచి తొంగి చూస్తున్నాడు
వాటి సంభాషణ వినేందుకు

మాకు తెలుసు ఆకురాలు కాలంలో విడిపోక తప్పదని
సుదూర పట్టణంలో నాకు ఆశ్రయం దొరుకుతుంది
నలుపు-తెలుపు పక్షులు దక్షిణానికి వెళ్తాయి
మరో నీలాకాశాన్ని కత్తిరించి విభజిస్తాయి

అనేక మాసాలు గడిచాక
ఆకాశంలో సూర్యుడు దారులు గీస్తాడు
అవి విప్పారే రెక్కలకు శక్తినిస్తాయి
మరల రమ్మని ఆహ్వానాలు పంపుతాయి

మనం కలుస్తాము మరల
వరుస కష్టాలను అధిగమిస్తాము
ప్రతిదీ ప్రారంభమయ్యే చోటు నుంచి
వెలువడే శక్తితో బలపడతాం...

*- బెత్ లెవిన్ కోసం*

## The House of My Childhood

In my house strangers live.
They erase the traces of the former owners.
They settle down and they believe
that they will stay forever.
They want to become part of the landscape.

I see the changes.
The view from the window passed.
After a spreading lime tree only a dry stump remained
like a decayed scar.
Bee choirs in the yellow brilliance of flowers trailed off.
The wind dispersed the scent of the May lilacs.
The white phlox disappeared from the garden.

The walls are bare, the bricks blush.
The grapevine does not peep through the windows.
It won't offer its sweet berries full of syrupy juice
on the green leaves.
In different colours the walls blossom,
a new door has been fixed,
Only the time locked in the oak floor creaks the same.

# 39. నా చిన్నప్పటి ఇల్లు

నా ఇంటిలో అపరిచితులున్నారు
వాళ్లు పాత యజమానుల గుర్తుల అవశేషాల్ని చెరిపివేస్తారు
అక్కడ స్థిరపడి శాశ్వతంగా ఉంటామనుకుంటారు
ఆ దృశ్యంలో భాగమవుతామని తలపోస్తారు.

నేను చూస్తున్నాను మార్పులను
కిటికీలోంచి దృశ్యం మారింది
నిమ్మచెట్టు ఉండాల్సిన చోట ఎండిన మోడు పాత మచ్చలా
పసుపుపచ్చని పూల మధ్య తేనేటీగల వాద్యగోష్ఠి వినబడడం లేదు
మే మాసపు లిలాక్ పూల పరిమళాలను గాలి ఎగరేసుకుపోయింది
తోటలోంచి తెల్లటి ఫ్లాక్స్ మొక్క అదృశ్యమయ్యింది.

మొండి గోడలు, ఇటుకలు ఎర్రగా
కిటికీలోంచి ద్రాక్షతీగె తొంగిచూడడం లేదు
హరిత పత్రాలపై తమ తియ్యని ద్రాక్షపళ్లనందించడం లేదు.
రకరకాల రంగులలో గోడలు, కొత్త తలుపు
ఓక్ చెక్కల నేలలో తాళం వేయబడిన కాలం
వెనకటిలాగే కిర్రుమంటున్నది.

## Home

*For Bozena Helena Mazur- Nowak*

a nest woven of concrete and steel
a bit of glass and wood inside
meant to last for ages
falls into pieces immediately
when the man passes away

## 40. ఇల్లు

కాంక్రీటు, స్టీలుతో అల్లిన గూడు
కొంచెం గ్లాసు, కొంచెం చెక్క
చిరకాలం నిలవాలని...
ముక్కలు ముక్కలుగా కూలిపోతుంది
అతడు నిష్క్రమించిన వెంటనే...

***– బొజెనా హెలెనా మజుర్–నొవాక్ కోసం***

## Death of a Home

At the edge of a village,
abandoned wooden cottage grows into the earth,
bowed with the burden of cares,
like a little old woman.

Curious rain peeks in through the hole in the roof.
It waters the slender birches planted
by wind inside the room.

In the windows,
remnants of curtains compete
with thick threads of spider webs.
The moon and the sun
take turns looking at their reflections
in the broken window panes.

Feral raspberries entwine the walls
with a thicket of green arms.
Tall Hollyhocks blush red among rust grasses.

Single pickets outline the grounds of the old garden.
Lush weeds overrule the fertile soil.
Each year, the rotten apple tree bears bitter tasting fruit,
enormous walnut spreads great fingers full of shade.

A once-modest Linden sapling
transformed into an enormous tree
and golden bees quietly humming a song of sweet flowers.

Industrious black ants slowly give the home back to nature.
They carry it piece-by-piece, straight to heaven.

# 41. గృహ మరణం

ఊరి అంచు దగ్గర
శిథిల గృహమొకటి పెరుగుతున్నది భూమిలోకి
దైనందిన విషయభారంతో వంగి ఉన్నది
ఓ వృద్ధురాలిలా

పైకప్పు నుంచి వర్షం తొంగిచూస్తుంది
గాలి పాతిన బిర్చ్ మొక్కలకు
గదిలో నీరు పోస్తున్నది

కిటికీలకు
వేలాడుతున్న చిరుగు కర్టెన్లు
సాలెగూళ్ల దారాలతో పోటీ పడుతున్నవి
సూర్యుడు, చంద్రుడు
వంతులవారీ తమ ప్రతిబింబాలను
పగిలిన కిటికీ అద్దాలలో ప్రతిఫలిస్తున్నారు

అడవి రాస్ప్‌బెర్రి తీగెలు అలుముకున్నాయి గోడలకు
తమ దట్టమైన ఆకుపచ్చటి చేతుల్తో
ఎండుగడ్డిలో పొడుగాటి హోలీహాక్‌లు ఎర్రగా కందిపోతున్నాయి

తోటచుట్టూ ఒకప్పటి కంచె గుర్తులు కానవస్తున్నాయి
పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి సారవంతమైన నేలలోలా
ప్రతి సంవత్సరం ఎండిన ఏపిల్ చెట్టు ఇస్తున్నది చేదుఫలాలను
వాల్‌నట్ చెట్టు విస్తారంగా పెరిగి ఇస్తున్నది నీడను.

ఒకప్పటి చిన్న లిండెన్ మొక్క మహావృక్షమైందిప్పుడు
స్వర్ణ తుమ్మెదలు పాడుతున్నాయి సుమధుర సుమగీతాన్ని

నల్ల చీమలు శ్రమిస్తూ ఇంటిని ప్రకృతిలోకి ఇస్తున్నాయి
శకలం తరువాత శకలాన్ని స్వర్గానికి సరాసరి తీసుకుపోతున్నాయి

# Barefoot on the Stubble

*For Lean van Heerden*

I walk barefoot on the stubble.
I turn back time.
Again, I’m a girl with blond braids.
I weave camomiles and cornflowers into my hair.
I know how to place my feet,
so as not hurt them with the sharp thorns .

I walked far.
My heels pierced the ground, the doubts of my mind.
I lost my trust of a child, and my confidence of being.
I do not know what happened to
My faith in humanity and my good fortune.

I return from memories.
I look for relief in the song of larks.
Can I find the forgotten dreams?
Regain a slice of the lost paradise?
Somewhere, in the stubble lies the old “I”.

# 42. దుబ్బులపై నగ్నపాదాల నడక

నగ్నపాదాలతో నడుస్తున్నాను దుబ్బులపై
కాలాన్ని మళ్లిస్తున్నాను వెనక్కి
మరల నేను, ఎర్రటి జడలున్న బాలికను
చేమంతులు, మక్కపూలను తలలో ముడుచుకుంటాను
ముళ్లు గుచ్చుకోకుండా నడవడం నాకు చాతనవును.

చాలాదూరం నడిచాను
మనసులో సందేహాల్లా, కాళ్లు నేలలో కూరుకుంటున్నాయి
చిన్నపిల్లలకుండే నమ్మకం, మనిషినన్న విశ్వాసం మృగ్యమయ్యాయి
మానవత్వం మీద, అదృష్టం మీద నమ్మకం
ఎటుపోయాయో, ఏమయ్యాయో తెలియదు.

జ్ఞాపకాల నుంచి తిరిగి వస్తున్నాను నేను
లార్క్ పక్షుల పాటలో సాంత్వన పొందాలనుకున్నాను
మరచిపోయిన స్వప్నాలను పొందగలనా?
చేజారిన స్వర్గాన్ని అందుకోగలనా?
ఎక్కడో, ఈ దుబ్బుల్లో, దాగి ఉన్నది 'నేను' అనేది?

**– *లియాన్ వాన్ హీర్‌డెన్***

# The Move

*For Wlodzimierz Holsztynski*

I am leaving home.
The window glass still remembers the touch of my fingers.
The ashen walls draw the outlines of paintings and furniture
The memories of happy moments come out of the corners
And like faithful dogs fawn at my hands.
The floor squeaks familiar under my feet
The doors open slightly and lead to the exit.

The remaining lights are put out, something ends.
I did not keep my word
We will not be together until death
I left too early.

# 43. నిష్క్రమణ

నేను వెళ్లిపోతున్నాను ఇల్లు వదిలి
నా వేళ్ల స్పర్శ ఇంకా కిటికీ అద్దాలకు గుర్తున్నది.
బూడిదరంగు గోడలపై పెయింటింగ్, వస్తు సామాగ్రి
రూపురేఖలు కానవస్తున్నాయి.
అవి విశ్వాసమున్న కుక్కల్లా నా చేతులను స్పృశిస్తున్నవి
నా పాదాల కింద నేల కీచుమంటున్నది ఎప్పటిలానే
తలుపులు కొద్దిగా తెరుచుకుని బయటకు దారిని చూపిస్తున్నవి

మిగిలిన దీపాలు ఆర్పివేయబడినాయి, ఏదో ముగింపు
నేను నామాట నిలబెట్టుకోలేదు
మృత్యువు వచ్చేంత వరకు మనం కలిసి ఉండలేము
నేను చాలాముందుగా నిష్క్రమించాను.

**– వ్లాడ్జిమియర్జ్ హొల్స్‌జటిన్స్కీ కోసం**

# Holiday Picture

Pixels like the grains of sand petrified, they stopped time.
You wave your hand and try to smile to the lens,
but we both know that you will never be older.

Wild wind let the thoughts soar to the sky,
they touched the bloody sunset over the sea.
The foamed waves blurred the traces of bare feet with fury.

How strange, I do not remember much of those moments.
I jumped deliberately into oblivion as into the abyss.
Death by forgetfulness allows me to continue living.

The sorrow for the past is hidden in the album
of unfashionable black and white photos.
The memory of happiness is imprisoned in the frame.

# 44. సెలవు దినపు చిత్రము

ఎండిన ఇసుక రేణువుల్లా పిక్సెల్స్ కాలాన్ని ఆపాయి
నీవు చేతిని కదుపుతూ లెన్స్‌వేపు నవ్వబోయావు
కాని, మనిద్దరకూ తెలుసు నీవెప్పటికీ వృద్ధుడివి కావని

విసురుగాలి ఆలోచనల్ని నింగివేపు ఎగరేసుకుపోయింది
అవి సముద్రంపైన రక్తవర్ణపు సూర్యాస్తమయాన్ని స్పృశించాయి
నగ్న పాదముద్రలను నురుగు అలలు కోపంతో తుడిచేసాయి

ఎంత విడ్డూరం, ఈ క్షణాలు చాలా నాకు గుర్తుకు రావు
అగాధంలోకి దూకినట్లు మరపులోకి దూకుతాను
మృత్యువును మరచిపోవడం వల్ల జీవించగలుగుతున్నాను

ఆల్బమ్‌లో దాగున్నది గతకాలపు దుఃఖం
ఆనాటి నలుపు-తెలుపు ఫోటోలలో
ఆనందపు జ్ఞాపకం ఫోటోఫ్రేములో బందీ చేయబడింది.

# Everything Is Possible

*For Douglas Chrysler*

In moment of sadness and doubts I return to the past.
I read the stories written on the yellowed pages of the diary,
and view the photographs from old family albums.

I no longer believe in the impossible.

I saw the fall of the giant and the mighty powers,
and how the thick darkness of history lit up.
The revolutionary uprisings brought some fresh air.

Nothing lasts forever.

Day always comes after night and Aurora knocks at
windows.
A rainbow hangs on the drops of rain after a violent storm .
Man falls, rises from his knees and goes further.

Life is like a photograph.

We emerge with difficulty from the dark negatives,
Every tear, suffering and a cry of despair straightens us.
Yesterdays pain will be just a memory in a few days.

# 45. అన్నీ సాధ్యమే

దుఃఖం, సందేహ క్షణాల్లో నేను మరలుతాను గతంలోకి
డైరీలో పచ్చుబడ్డున్న పేజీల్లోని కథల్ని చదువుతాను
పాత ఆల్బమ్‌లోని కుటుంబ సభ్యుల ఫోటోల్ని చూస్తాను.

అసాధ్యమనే దానిని నమ్మనిపుడు

గొప్పగొప్ప మహాశక్తుల పతనాన్ని చూసాను
చిక్కటి చీకటి చరిత్రలో వెలుగునూ చూసాను
విప్లవ తిరుగుబాట్లు కాసింత తాజాగాలిని తెచ్చాయి

ఏదీ ఎల్లకాలం నిలవదు.

పగలు తరువాత రాత్రి వస్తుంది. ఉదయసంధ్య అరోరా కిటికీ తలుపులు తడుతుంది.
భయంకరమైన తుఫాను తరువాత ఇంద్రధనుస్సు వేలాడుతుంది వర్షపు నీటిచుక్కలకు
పతనం చెందిన మనిషి, మోకాళ్లపై నుంచి లేచి ముందుకు నడుస్తాడు

జీవితం ఒక ఫొటోగ్రాఫు

మనం ఎంతో కష్టం మీద బయటకు వస్తాం చీకటి వ్యతిరేకావస్థల నుంచి
ప్రతి కన్నీటి బొట్టు, బాధ, నిరాశా పూరితమైన కేక మనల్ని నిలబెడ్తుంది
నిన్నటి బాధ కొద్దిరోజులో ఒక జ్ఞాపకంగా మారుతుంది.

*– డగ్లాస్ క్రిస్లర్ కోసం*

## It Has to Be

As I shut the light in my pupils
I will be silent like a statue.
I will know the last mystery.
Cry,
But it has to be.

Let
All shoes leave
Dresses meet another smell of perfume.
Do not ask - why?
Understand,
It should be so.

I will go far away but I'll be close.
I will return in dreams and memories,
In the words of poems and melodies,
In a drop of rain flowing down the cheek.

Enjoy,
That it may be so.

## 46. ఇది ఇలా

నా కనుపాపలలోని వెలుగును ఆర్పగానే
నిశ్శబ్ద విగ్రహంలా నిలబడతాను
నాకు ఆఖరి రహస్యం తెలుసు-
ఏడుపు...
కాని అది అలా...

అన్ని కాలిజోళ్లు వెళ్లిపోనీ,
దుస్తులు మరో సువాసనను కలవనీ,
ఎందుకు... అని అడగకు...
అర్థం చేసుకో,
అదంతే.

దూరంగా వెళ్లిపోతాను కాని దగ్గరగానే ఉంటాను
కలలలో, జ్ఞాపకాలలో తిరిగి వస్తాను
కవితలు, చరణాలలో పదాలుగా
చెంపల వెంబడి జాలువారే వానచుక్కలో

ఆనందించు
అదంతేనేమో

# Prayers

Sometimes we pray for life, sometimes for death.
When the last ray of hope is gone,
Suffering teaches us humility towards evanescence.

In genes the cruel sentence is written
– no right to appeal
There's nothing eternal on Earth

Every day is a generous gift
Every day we see the miracle of birth and life
and learn the great mystery of passing.

# 47. ప్రార్థనలు

కొన్నిసార్లు బతుకు కోసం, కొన్నిసార్లు మృత్యువు కోసం ప్రార్థిస్తాం
ఆఖరి ఆశాకిరణం అదృశ్యం కాగానే,
బాధ నేర్పుతుంది అశాశ్వతత్వం వేపు నమ్రతను

జన్యువులలో వ్రాసి వుంది క్రూర వాక్యం
- నివేదించుకునే హక్కులేదని-
ఈ భూమిపై ఏదీ కాదు శాశ్వతం.

ప్రతిరోజూ ఒక బహుమతి
ప్రతిరోజూ చూస్తాం జనన మరణ అద్భుతం
నేర్చుకుంటాం కాలపు చలన రహస్యం.

# Familiar Faces

I stroll through the streets of the town in the early evening.

A bailiff sits in a beer garden sipping a cold drink.
In his notebook he marks the addresses of people
with financial sins.
He creates a balance sheet,
calamities in one column, income in another.
Behind every number hides a family uncertain of tomorrow.
He saw brothers in the debtors, restrained his greed.

In the market square, in the entrance to a sleazy house,
a prostitute waits.
The bright red of the lipstick contrasts with her pale face.
Her eyes hide the pain of existence and her fear of the pimp.
Her demons live in narcotics and get drunk on cheap wine.
She dares to leave the darkness and cross to the sunny side.

On the stone steps of a church kneels a dirty beggar.
A crowd of passers-by hurries past her indifferently.
An elderly lady in an unfashionable outfit stops.
She fumbles in her purse a long time, drops money into a
box.
The clank of the falling coin sounds like a massive bell
“Thank you, widow, for your last penny .”

Old saints have new faces in our times.

# 48. పరిచిత వదనాలు

సాయంవేళలలో నేను తిరుగుతుంటాను పట్టణ వీధుల్లో

న్యాయాధికారి ఒకడు బీరుతోట వద్ద శీతల పానీయం చప్పరిస్తుంటాడు
తన నోటు పుస్తకంలో ఆర్థిక నేరస్తుల చిరునామాలు వ్రాస్తూ ఉంటాడు
తన బ్యాలెన్సుషీట్‌లో కష్టాలు ఒక వరుసలో,
ఆర్థిక లాభాలు ఇంకో వరుసలో వ్రాస్తుంటాడు
ప్రతి సంఖ్య వెనుక రేపు గడవడం ఎలాగో తెలియని కుటుంబం దాగి ఉంటుంది
అప్పుల్లో ఉన్న సోదరులను చూసి, తన అత్యాశను ఆపుకున్నాడు.

సంతలో, ఓ విలాస గృహం ముందు నిలబడి ఉన్నదో వేశ్య
ఆమె తెల్లని వదనంపై ఎర్రటి లిప్‌స్టిక్ పూత కొట్టొచ్చినట్లు
ఆమె కళ్లు దాచిపెడ్తున్నాయి ఉనికి బాధను, తార్పుడుకాడి భయాన్ని
ఆమెను వెంటాడే పిశాచులు మాదక ద్రవ్యాలు, చౌక సారా సేవిస్తాయి
చీకటిని దాటి వెలుగులోకి రావాలనుకుంటున్నదామె

చర్చి మెట్లమీద అశుభ్రంగా ఉన్న బిచ్చగత్తె మోకరిల్లుతున్నది
దారే పోయేవాళ్లు త్వరత్వరగా దాటిపోతున్నారు నిర్లిప్తతో
ఓ వృద్ధురాలు అక్కడ ఆగింది
తన పర్సు తెరచి వెదికివెదికి ఓ నాణేన్ని వేసింది
ఆ నాణెం మోగింది చర్చి గంటలా
'కృతజ్ఞతలు, అమ్మా, నీవిచ్చిన ఆఖరి పెన్నీకి'–

పాత సాధువులు మన కాలంలో కొత్త ముఖాలతో వస్తున్నారు.

# Footprints

*For Wlodzimierz Kuperberg*

There are many religions in the world, many rules.
It doesn't matter to which God we pray.
In what language we speak the words.

We treat each man like a brother.
We need each other,
People are not lone islands upon an ocean.

In the moments when the sun disappears, and darkness falls,
When despair and sadness extinguish the will to live,
Someone will always extend a helping hand.

We are all heading towards eternity.
Like footprints, we leave along the way
Memory of good and bad deeds.

In this reality, we are but travelers.
Nothing is given to us forever.
We arrive naked and we leave naked.

# 49. పద ముద్రలు

ఈ ప్రపంచంలో అనేక మతాలు, అనేక నిబంధనలు
ఏ దేవుడిని ప్రార్థిస్తున్నావనేది ముఖ్యం కాదు
ఏ భాషలో స్తుతిస్తున్నావనేది కూడా...

మనం ప్రతి మనిషిని సోదరుడిలా భావించాలి,
ఒకరి తోడు మరొకరికి అవసరం నేడు,
సముద్రంలో ఒంటరి ద్వీపాలు కాదు జనం.

సూర్యాస్తమయ క్షణాలలో చీకటి వస్తుంది
నిరాశ, దుఃఖాలు జీవితేచ్ఛను ఆర్పివేస్తాయి
ఎవరో ఒకరు ఆపన్న హస్తాన్ని అందిస్తారు.

మన అందరం శాశ్వతత్వం వేపు వెళ్తున్నాం
పద ముద్రలను దారిపై వదిలిపోతున్నాం
మంచి, చెడు పనుల జ్ఞాపకాలను కూడా.

ఈ వాస్తవంలో మనం కేవలం ప్రయాణీకులం
ఏదీ మనకు శాశ్వతంగా ఇవ్వబడలేదు
నగ్నంగా వచ్చి నగ్నంగా నిష్క్రమిస్తాం.

***– వ్లాద్ జిమిరెజ్ కుపర్‌బర్గ్ కోసం***

# Three Opinions

*For Agnieszka Komoter and Piotr Kasjas*

I hid a mouse in the pocket of my coat.
She gave me her complete trust,
And run up onto my hand.
I saw terror in the little black eyes.
I carried her out of the place of execution.

To the adults, it was a strange and reprehensible act.
To the animal, an act of heroism.
And to the child, a lesson in empathy.

## 50. మూడు అభిప్రాయాలు

నా కోటుజేబులో ఎలుకను దాచాను
అది నాపై తన పూర్తి నమ్మకాన్ని వెలిబుచ్చింది
నా చేతిపైకి ఎగబాకింది
ఆ చిన్ని నల్లకళ్లలో భయాన్ని చూసాను
దానిని మృత్యువాకిటి నుంచి బయటకు తీసుకువెళ్లాను.

చూసిన వాళ్లకు అది వింతైన గర్వించదగిన పని
ఎలుకకు మాత్రం అతి ధీరోదాత్తనాయక కార్యం
చిన్న పిల్లలకు సానుభూతిని నేర్పే పాఠం

**– అగ్నియస్ జ్యాకొమొతిర్, పియోతర్ కస్జస్ కోసం**

# My Angel

forgive the wounded feet
you walk with me through the wilderness
the thorns of sins tear at your robes

you protect against the mud
of evil words and mean deeds
you fight against perverse thoughts

thank you for faithful persistence
for showing me the way in darkness
and sometimes lending me your wings

# 51. నా దేవదూత

గాయపడిన పాదాలను క్షమించు
అరణ్యంలో నాతో నడిచావు
పాపాల ముళ్లు నీ దుస్తులను చింపివేసాయి

నిన్ను రక్షించుకున్నావు
చెడు పదాలు, దుష్టకార్యాల బురద నుంచీ,
నీవు యుద్ధం చేసావు విపరీతపు ఆలోచనలకు వ్యతిరేకంగా

నాతో విశ్వాసంగా అన్నివేళలా ఉన్నందుకు కృతజ్ఞతలు
నాకు చీకటి నుంచి వెలుగు దారి చూపించినందుకు
ఒక్కోసారి నీ రెక్కలను నాకు ఇచ్చినందుకూ....

## Searching

I looked for you
in Romanesque churches,
gothic cathedrals.
I asked angels from baroque altars
about you.
I rose above clouds,
to be closer to heaven.
My way was marked by high chimney tops,
like milestones.

I found you.
You were near.
You hid yourself in yellow mullein,
in a snail wandering on grass.

You are with me although
you have chosen solitude.

## 52. వెదకడం

నీకోసం వెదికాను
రొమనెస్క్ చర్చిలలో
గోథిక్ కాథెడ్రల్స్‌లో;
బరొకి అల్తార్ దేవదూతలను
నీ గురించి అడిగాను;
మబ్బులను దాటి ఎగిరాను,
స్వర్గానికి దగ్గరవుదామని
నా దారి ఉన్నత చిమ్నీ శిఖరాలతో గుర్తు వేయబడింది
మైలురాళ్లలా

నిన్ను కనుగొన్నాను
నీవు సమీపంలోనే ఉన్నావు
పసుపుపచ్చని ముల్లీన్ మొక్కల పూలలో,
పచ్చికపై తిరిగే నత్తలో దాగున్నావు.

నీవు నాతోనే ఉన్నావు
ఒంటరితనాన్ని ఎన్నిక చేసుకున్నావు...

# A Prayer of Thanks

*For Agnieszka Herman*

I partake in everyday miracles.
Incredible how often God visits the Earth.
Unnoticed he comes daily.

He lets breathe the first breath on the day of birth,
makes a dried seed sprout
and a small sapling grow into a huge tree.

He puts stones in lush apricots,
gives sweetness to ripe fruits,
sprinkles pollen onto the wings of bees.

Thank you Lord for the gift of life
and the freedom of choice,
for the received grace of forgiveness.
I am grateful for your goodness and love.

# 53. కృతజ్ఞతా ప్రార్థన

ప్రతిరోజూ అద్భుతాలలో పాలుపంచుకుంటాను
దేవుడు ఎన్నిసార్లు సందర్శిస్తాడో ఈ నేలను
ప్రతిరోజూ వస్తాడు ఎవరికీ తెలియకుండా

జన్మదినాన తొలి ఊపిరిని తీసుకునేట్లు చేస్తాడు
ఎండిన విత్తనాల్ని మొలకెత్తిస్తాడు
చిన్ని మొక్కలను మహావృక్షంగా ఎదిగిస్తాడు

ఏప్రికాట్ పళ్లలో గింజల నుంచుతాడు
ఫలాలకు మాధుర్యాన్నిస్తాడు
తేనేటీగల రెక్కలపై పుప్పొడి జల్లుతాడు

కృతజ్ఞతలు ప్రభూ, జీవితమనే కానుక నిచ్చినందుకు
స్వేచ్ఛావకాశాల నొసగినందుకు,
క్షమను దయతో ప్రసాదించినందుకు,
నీ మంచితనానికి ప్రేమకు ఎప్పటికీ కృతజ్ఞుడిని.

**– అగ్నియజ్కా హెర్మాన్ కోసం**

## Rose Without Thorns

give a rose without thorns and words without splinters
shave your sentence of spikes like a conscientious carpenter
remember that all can be said in a different way

each spoken thought carries vibrations
- do not hurt with unjust judgment
scorn or meanness hidden in a lie

one gesture of kindness will return multiplied
forgiveness and peace will bring genuine tears
what is most precious you will get for free

smile and light the merry sparkles in your eyes
feel internally the positive energy of life
and the luminosity will brighten the gloomy time

appreciate the generosity of grace
and be glad of what you have
do not worry about what will never happen
do not covet things that you will never possess

man - the richest of the rich
the poorest of the poor - you are a wonderful gift
you carry in yourself a lot of luck and a miracle of love

# 54. ముళ్లు లేని గులాబి

ముళ్లులేని గులాబిని, గుచ్చుకోని పదాల్ని ఇవ్వు...
నీ వాక్యాల్ని మంచి వడ్రంగి చెక్కినట్లు చక్కగా చెక్కు
ప్రతి మాటనూ ఇంకోరకంగా ఉచ్ఛరించవచ్చు...

ప్రతి పలికే ఆలోచనకూ కంపనాలుంటాయి
– అన్యాయపు తీర్పుతో గాయపరచవద్దు
అబద్ధంలో దాగి ఉంటాయి అల్పబుద్ధి, తృణీకారం

ఒక కరుణా కార్యం మరిన్నిరెట్లుగా తిరిగి వస్తుంది
క్షమ, శాంతి నిజమైన కన్నీళ్లను తెస్తాయి
ఏదైతే అత్యంత విలువైనదో, అది ఉచితంగా వస్తుంది

చిరునవ్వు, ఆనందపు వెలుగులు నీ కనులలో మెరుస్తాయి
జీవితపు అనుకూల శక్తిని అంతర్గతంగా స్పృశిస్తావు
చీకటి సమయాన్ని వెలుగు ప్రకాశింపజేస్తుంది

కరుణ ఉదారత్వాన్ని మెచ్చుకో
నీకున్న దానితో సంతోషపడు
జరగని దాని గురించి చింతించకు,
పొందలేని వాటి గురించి మథనపడకు

ఓ మనిషీ! నీవు ధనవంతులలో ధనవంతుడివి...
దరిద్రులలో దరిద్రుడివి – నీవొక బహుమతివి
నీలో అనంత అదృష్టాన్ని, ప్రేమ అద్భుతాన్ని మోసుకుపోతున్న వ్యక్తివి.

# The Homeless

They chose a homeless freedom.
Set instinctively to survive they live for today.
They know all the dark secrets of the city.

In the evenings, they fall like birds onto the park benches
To spend the night in the company of stars.
In the morning,
They leave the baggage of old newspapers and wander on.

It is never too late, or too early
-The days are too similar to be afraid of anything.

Those of us, who live hurriedly and hygienically,
Pass them with revulsion and a feeling of superiority.
With dignity, we tote around stereotypes
and the day's routine.

We hurry along other paths of life.
Sometimes, we collide - we stop pensive
Over diversity of human stories.

# 55. నిరాశ్రయులు

వాళ్లకు కావాలి ఇల్లు లేని స్వేచ్ఛ
ఏరోజు బ్రతుకు ఆరోజుకు చాలు
వాళ్లకు నగర రహస్యాలన్నీ తెలుసు

సాయంకాలం పార్కు బెంచీలపై వాలిపోతారు
రాత్రుళ్లు నక్షత్రాలతో కాలక్షేపం చేస్తారు
ఉదయాన పాతపేపర్ల కట్టనక్కడే వదిలి సంచరిస్తారు

ఏది ఎప్పుడూ ఆలస్యమూ కాదు, త్వరితమూ కాదు
దేని గురించి భయపడాలన్నా రోజులన్నీ ఒకేరకం

మనం హడావుడిగా, శుభ్రతతో బతికేవాళ్లం
వాళ్లను చూసి అసహ్యించుకుంటాం, ఉన్నతులమని అనుకుంటూ,
హుందాగా, మనం బతుకుతాం మార్పులేని ఒకేరకపు జీవితాలను

జీవన దారుల్లో త్వరపడిపోతుంటాం
ఒక్కోసారి, ఢీకొట్టుకుని – దిగులులో ఆగుతాం
మనుషుల కథల్లోని వైవిధ్యాలను చూసి...

## The Beggar

I looked deeply into the eyes of a beggar
And they told me his story.

The book of life is not closed.
It describes mistakes and failures at the beginning,
Then the monotonous days,
Struggling to survive in a hostile world.

The streets are like a swamp
They draw in and do not let go.
They promise nothing.
They provide only rarely.

He must drift on the surface of existence
On a raft built from old cartons.

Rushing cars honk loudly.
Passers-by mutter disapprovingly.
Only sometimes, someone
Throws a few coins into the tin box.
Compassionately

# 56. బిచ్చగాడు

నేను ఓ బిచ్చగాడి కళ్లలోకి లోతుగా చూసాను
అవి నాకు చెప్పాయి అతడి కథను.

జీవన పుస్తకం మూయబడలేదు
ఆదియందు జరిగిన తప్పులు, అపజయాలు వర్ణించబడినాయి
తరువాత ఏకరీతి దినాలు
ఈ విరోధ ప్రపంచంలో బతుకు పోరాటాలు

వీధులున్నాయి ఒక మడుగులా
లోపలికి లాక్కుంటాయి, మరల పోనివ్వవు
దేనినీ వాగ్దానం చేయవు
అరుదుగా ఏమన్నా ఇస్తాయి.

ఉనికి ఉపరితలంపై తేలుతూపోవాలి
పాత అట్టల బల్లకట్టుపై అతడు,

వేగంగా పోతున్న కార్లు బిగ్గరగా హారన్ కొడుతున్నాయి
దారినపోతున్నవాళ్లు గొణుగుతున్నారు అయిష్టంగా
కొద్దిసార్లు, కొందరు
కొన్ని నాణేలను విసుర్తున్నారు
దయతో…

# Spring in Budapest

*For Gerry Koch*

The green hills, like a wide scarf,
envelop the city that never sleeps.
The blue Danube still remembers
Viennese waltz melodies
and the Gypsy violin playing the chardas

The palaces and the great Art Nouveau buildings,
the white towers of parliament
reflect in the mirror of water

Coastal cafes, hidden
in the shade of spreading Sycamores,
invite me for a glass of golden Tokay.

I wander along the streets and squares.
I gaze from the bridge at Margaret Island.
In my imagination, I see a little, frightened girl.
I can hear her heart fluttering under the religious habit.
Did she cry? This is not written in the book of chronicles.

Since that time the world has changed many times
but human emotions remain unchanged.
Tears never lost their salty taste.

# 57. బుడాపెస్ట్‌లో వసంతం

వెడల్పాటి శాలువాలా ఆకుపచ్చని కొండలు
నిద్ర ఎరుగని పట్టణాన్ని కప్పివేసాయి
నీలి డాన్యూబ్ నదికి ఇప్పటికీ గుర్తే
వియన్నీస్ వాల్జ్ మధుర గీతాలు
జిప్సీ వయొలెన్ల ఛర్దాస్ శృతులు

భవనాలు, ఆర్ట్ నొవ్యూ కట్టడాలు
పార్లమెంటు శ్వేత బురుజులు
నీటి అద్దంలో మెరుస్తున్నాయి

కోస్టల్ కేఫ్‌లు
విస్తరిస్తున్న సైకామోర్ చెట్ల నీడలో దాగున్నాయి,
ఓ గ్లాసు బంగరు 'టొకె' కొరకు ఆహ్వానిస్తున్నాయి.

నేను వీధుల్లో, కూడళ్లలో సంచరిస్తున్నాను
మార్గరెట్ ద్వీపపు వంతెన నుంచి చూస్తున్నాను
నా ఊహాలోకంలో కానవస్తున్నది భయపడ్తున్న ఓ చిన్ని బాలిక
ఆమె హృదయ స్పందన మతపు అలవాట్లతో తీవ్రమైనది
ఆమె ఏడ్చిందా? క్రానికల్స్‌లో వ్రాయబడలేదు

అప్పటి నుంచి ప్రపంచం అనేకసార్లు మారిపోయింది
కాని, మానవ ఉద్వేగాలు మారలేదు.
కన్నీళ్ల ఉప్పదనంలో మార్పులేదు.

**– గెర్రికాక్ కోసం**

# Sense of Security

*For Georgia Ann Banks-Martin*

At dawn, the cat slipped through the open window softly,
and almost without a sound,
she jumped down from the windowsill.
She hid under a chair, and curled up into a little ball.
She closed the night's adventures in her green eyes.

In dreams, the uncertainty of last night returned.
Fear, doomed her to wander over fences and roofs
out of the reach of furiously barking dogs
and powerful beasts speeding down the city streets.
She also did not trust the always-hurrying people.

A man's white shirt draped over the chair
moved slightly, to the rhythm of the wind's breath.
It quietly purred a kitty lullaby, and tucked her in to sleep
with long arms in the empty sleeves.

## 58. భద్రతా భావం

ఉదయసంధ్యలో, తెరచిన కిటికీలోకి ఆ పిల్లి
          చప్పుడు చేయకుండా చేరుకున్నది నెమ్మదిగా
కిటికీ అంచు నుంచి కిందకు దూకింది
కుర్చీ కింద దాక్కుని, బంతిలా ముడుచుకున్నది
రాత్రి సాహసకృత్యాలను ఆకుపచ్చ కళ్లలో దాచుకున్నది

కళ్లలో గతరాత్రి అనిశ్చిత స్థితి తిరిగి వచ్చింది
భయం దానిని కంచెలపై పైకప్పులపై తిరిగేట్లు చేసింది.
దూరంగా భీకరంగా అరుస్తున్న కుక్కలు
వీధుల్లో వేగంగా పరుగెడ్తున్న క్రూరమృగాలు
హడావుడి జనం మీద నమ్మకం లేదు దానికి;

కుర్చీ మీద పరచి ఉన్న ఓ మనిషి తెల్లచొక్కా
కదిలింది కొద్దిగా, గాలి ఊపిరి విసురుకు;
పిల్లి తన జాతి జోలపాట పాడి, నిద్రపోయింది.
ఖాళీ చొక్కా పొదుగాటి చేతుల్లో...

**- జార్జియా ఏన్ బాంక్స్-మార్టిన్ కోసం**

# In the Attic

*For Chris Reynolds*

A large spider senses its reflection in a dusty mirror.
It cast a dense veil woven from white threads,
over the silver surface
And the world became blurred,
with only contours being visible.

The time had stopped inside a broken grandfather clock.
Silent, trapped between the many gears of the mechanism.
Twice a day, the spread hands show the time.

In the deep drawers of an old, oak cupboard,
Black and white photographs of smiling,
nameless people slumber.
They are not capable of telling long-forgotten tales.

Dresses, made of good quality materials,
hang in the creaking armoire.
Unfashionable, sentenced to inertia
and the odor of mothballs,
they dream about the sun.
Do they believe that someday their fortune will change,
and they will see the light?

Books with yellowed pages,
dreaming inside old trunks,
have incorporated the touch of many hands,
teardrops, and reflections.
Occasionally they leave the attic
to share their knowledge and sentiment.

# 59. అటకలో

దుమ్ముకొట్టుకున్న అద్దంలో ఓ పెద్ద సాలీడు
పసిగట్టింది తన ప్రతిబింబాన్ని,
దానిమీద తెల్లటి దారాల తెరను పరచింది
వెండి ఉపరితలంపై,
ప్రపంచం మసక మసకగా మారింది
రూపురేఖలు మాత్రమే కానవస్తున్నాయి;

కాలం ఆగిపోయింది తాతగారి విరిగిన గడియారంలో
లోపలి 'మర'లలో నిశ్శబ్దం చిక్కుకున్నది
రోజుకు రెండుసార్లు, ముళ్లు చూపిస్తున్నాయి సరైన కాలాన్ని

పాత చెక్క అలమర లోపల
నలుపు తెలుపు ఫోటోల నవ్వులు,
పేరు లేనివాళ్లు గాఢనిద్రలో ఉన్నారు
ఎన్నడో మరచిపోయిన కథలను చెప్పలేదు

మంచి మన్నికైన దుస్తులు వేలాడ్తున్నాయి కీచుమంటున్న బట్టల బీరువాలో
పాతకాలం నాటివి కలరా ఉండల వాసనలో
సూర్యుడి గురించి కలగంటూ, కదలకుండా పడి ఉన్నాయి
అవి నమ్ముతున్నాయా తమ అదృష్టం మారుతుందని,
ఎన్నడో ఒకరోజు వెలుగు చూస్తామనీ!

పసుపు రంగులోకి మారుతున్న పుస్తకాల పేజీలు
పాత ట్రంకుపెట్టెల్లో కలలు కంటున్నాయి
వాటిలో నిక్షిప్తమై ఉన్నాయి ఎన్నో హస్త స్పర్శలు,
కన్నీటి చుక్కలు, ఆలోచనలు.
అప్పుడప్పుడు అవి అటకను వదిలి వస్తాయి
తమ జ్ఞానాన్ని, మనోభావాలను పంచుకునేందుకు.

– క్రిస్ రెనాల్డ్స్ కోసం

# Venus de Milo

You have to go away at the right moment.
Leaving the ball before midnight,
You can lose your shoe like Cinderella.
Do not let the black night turned gray
And the pale dawn showed its fatigue.

Leave a few unspoken sentences,
A little bit of guesswork and colorful myths
Some unwritten lines of the poem
A few notes stopped in the middle of the song.

Venus de Milo captivates by her perfection
- Beautiful woman sculptured of white marble.
She does not have hands, but she carves imagination.
Beauty does not pass.

# 60. వీనస్ డి మిలో

సరైన సమయంలో నిష్క్రమించాలి నీవు,
అర్ధరాత్రికి ముందే అక్కడ నుంచి వెళ్లిపోవాలి,
సిండరెల్లాలా నీ కాలిజోడు పోగొట్టుకోవచ్చు,
కాని, రాత్రి చీకటి నలుపును తెల్లబడనీయకు
మసక ఉదయం తన అలసటను తెలపనీయకు.

